ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375 ఉదయం ★★ Telephone: 1343.

చందారేట్లు

	వీంబీ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

సర్క్యులేషన్ మేనేజర్ -
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

120420

చందాదార్లకు విజ్ఞప్తి

చందాదారులుగా చేరువారు వారి పూర్తి విలాసము-ఆనగా గ్రామము, పోస్టు, వయా, తాలూకా, జిల్లా మొదలగు వివరములు-విడివిడిగా వ్రాయవలయునని కోరుచున్నాము.

చందాదారులు M.O.లు పంపుతున్నప్పుడు కాని, ఉత్తరములలోగాని వారి చందా నెంబరు తెలియజేయవలయునని కోరుచున్నాము.

భవదీయుడు,
సర్క్యులేషన్ మేనేజరు.

సంపుటి 4 :: సంచిక 93 | విజయవాడ, అక్టోబర్ 3, 1963 గురువారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

జాతిపిత బాపూజీకి భారత ప్రజాకోటి భక్త్యంజలి

ఆసేతు హిమాచల పర్యంతం మహోత్సాహంతో గాంధీ జయంత్యుత్సవం

మహాత్ముని ఆశయాల పాలనకు దీక్షాకంకణ ధారణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 2—

గాంధి జయంతి ఉత్సవాలను కేరళనుంచి కాశ్మీర్‌వరకు మొత్తం దేశంలో నేడు భక్తి ప్రపత్తులతో జరిపారు.

రాజఘాట్ వద్ద జరిగిన ఉత్సవంలో ప్రధాని నెహ్రూ పాల్గొన్నారు. ఈ రోజు జాతీయ పారిశుద్ధ్య దినంగా పరిగణించి అశేష ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ సమైక్యత ప్రతిజ్ఞను స్వీకరించారు.

నేటి ఉదయం మంచి ఢిల్లీపౌరులు గాంధి సమాధివద్దకు వచ్చి పూలమాలలను, చేతితో వడికిన నూలును సమర్పిస్తున్నారు. ఈసందర్భంలో అక్కడ ప్రార్థన సమావేశంకూడా జరిగింది.

కలకత్తాలో

కలకత్తా, అక్టోబర్ 2—మహాత్మాగాంధి జయంతి సందర్భంలో నేటిఉదయం ఇక్కడ బ్యారక్‌పూర్ గాంధి మూట్‌వద్ద ప్రార్థన సమావేశంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ జాతీయ సమైక్యత ప్రతిజ్ఞా ఉద్యమానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈదపోతగా వర్షం కురుస్తున్నా, వేలాది ప్రజలు ప్రతిజ్ఞను గైకొన్నారు.

అన్ని వివాదాలను కాంతియుత పద్ధతుల ద్వారా పరిష్కరించుకోవాలని, భాష సమైక్యత దృష్ట్యా, ప్రజలమధ్య తలెత్తి మతభాష ఇతర సమస్యల విషయంలో హింసాయుత పద్ధతులను చేపట్టరాదని ప్రతిజ్ఞ స్వీకరించారు.

ముఖ్యమంత్రి శ్రీ సేన్ ప్రసంగిస్తూ, ఈ పవిత్ర ఆశయాలను ప్రజలు అనుసరించి పట్టయితే, ఆర్థికఅసమానతలులేనిసమాజాన్ని సృష్టించడం సాధ్యపడగలదని అన్నారు.

ఈ పద్ధతిద్వారా ప్రపంచానికి కొత్త మార్గాన్ని చూపించిన వారమవుతామని ఆయన అన్నారు.

త్రివేంద్రంలో

త్రివేంద్రం, అక్టోబర్ 2—మహాత్మాగాంధి జయంతి సందర్భంలో ఇక్కడ నేటి ఉదయం విద్యార్థులు, కార్మిక కార్యకర్తలు, సాంఘిక సేవకులు వీధులను వడ్డుతో శుభ్రపరచి కార్యక్రమంలో పాల్గొన్నారు.

త్రివేంద్రం కార్పొరేషన్ అధ్యక్షుడు జరిగిన ఒక సభలో కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి ఈ కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సమావేశానికి మంత్రులు ఎవరు హాజరు కాలేదు

గవర్నర్ శ్రీ గిరి తమ ప్రసంగంలో ఈవిషయం ప్రస్తావించి, మంత్రులు ప్రజలకు నాయకత్వం వహించవలసిన వారని, వారు రాకపోవడం విచారకరమని అన్నారు.

మలయాళీలు వడ్డుతో మంచి పేరు ప్రఖ్యాతులు పొందారని, వారు జాతీయ పారిశుద్ధ్యం విషయంలోకూడా దేశానికి ఆదర్శ ప్రాయులు కావాలని అన్నారు.

ఈ రోజు మన దేశానికి చారిత్రాత్మకమైనదని, నేడు జాతి పిత జన్మించిన రోజు అని ఆయన అన్నారు ప్రపంచంలోని మాలిన్యాన్ని పోగొట్టడానికి రెండు మూడు శతాబ్దాల కొకసారి మహాత్ములు జన్మిస్తారని ఆయన అన్నారు

గాంధి జయంతి సందర్భంలో కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి త్రివేంద్రం కేంద్రం నుంచి రేడియోలో ప్రసంగిస్తూ, జాతీయ సమైక్యానికి ప్రజలు విశ్రాంతిలేకుండా కృషి చేయాలని అభ్యర్థించారు.

దేశంలో భావ సమైక్యాన్ని సాధించడానికి మహాత్మా గాంధి కృషి చేశారని ఆయన పేర్కొన్నారు.

మత సామరస్య సాధనకు జీవితాన్ని త్యాగం చేశారని ఆయన మహాత్మా గాంధికి జోహారు అర్పించారు.

గడచిన రెండు మూడు సంవత్సరాలలో దేశ సమైక్యం, భావ సమైక్యంపట్ల అత్యంత శ్రద్ధాసక్తుల ప్రదర్శిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యలను జాతీయ సమస్యలుగా పరిగణిస్తున్నారని ఆయన అన్నారు.

విచ్ఛిన్నకర ధోరణులను సంకుచిత దృక్పథాన్ని విడనాడాలని ఆయన పేర్కొంటూ, ప్రస్తుత అత్యయిక పరిస్థితి పరిస్థితి స్వార్థచింతతో వ్యవహరించడం దేశ భక్తికి చిహ్నం కాదని అన్నారు.

మన దేశంలో ప్రధానమైన వనరులను శక్తి స్తోమతలను దేశ పరిరక్షణకు వినియోగించవలసిన ఈ తరుణంలో నిరుపయోగమైన వివాదాలు వృథా చేయడం తగదని ఆయన ఉద్బోధించారు.

జాతీయ పారిశుద్ధ్య దినోత్సవం

గాంధీ జయంతి సందర్భంలో నిర్వహణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 2 — మహాత్మా గాంధి జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ పారిశుద్ధ్య దినోత్సవాన్ని దేశమంతటా నేడు జరుపుతున్నారు.

పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రభుత్వ సంస్థలు స్వచ్ఛంద సేవా సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్నవి పారిశుద్ధ్యం,స్వయం సహాయం విషయాలలో ప్రజలు శ్రద్ధ తీసుకొనడానికి ఈ కార్యక్రమాలు నిర్వహింపబడుతున్నవి.

మార్కెట్ వీధులను ఇతర రహదారులను వడ్డేసు సంస్థల తోడ్పాటుతో అయా ప్రాంతాలలోని స్థానిక ప్రజల పారిశుద్ధ్యం చేస్తారు.

ప్రభాత భేరీలు, తలవ చిత్రాల ప్రదర్శనలు, పోస్టర్ల ప్రచారం, రేడియో కార్యక్రమాలుకూడా ఈ కార్యక్రమంలో ఒక భాగంగా వున్నవి

టి. బి. సీళ్ళ అమ్మకం

టి. బి సీళ్ళ అమ్మకం సందర్భంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్ సందేశ మిస్తూ అక్టోబర్ 2 గాంధి జయంతినాడు క్షయ వ్యాధి నిర్మూలన సంఘం టి బి. సీళ్ళ అమ్మకాన్ని ప్రారంభిస్తున్నదని తెలుసుకొని చాలా సంతోషించానని ఈ వ్యాధి మన దేశంలో ఇంకా అనేకమంది ప్రాణాలను బలిగొంటున్నదని. టి. బి సీళ్ళ ఉద్యమం బహు జనాదరణ పొందగలదని తాను ఆశిస్తున్నానని తెలియజేశారు.

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్ సందేశం పంపుతూ క్షయ వ్యాధి నిర్మూలనకై కృషిచేసే అనధికార, తదితర స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం తగు ప్రోత్సాహ మివ్వగలదని తెలియజేశారు.

ప్రజలు ప్రత్యక్షంగా తీసుకొనడానికి ఈ కార్యక్రమాలు నిర్వహింపబడుతున్నవి.

మార్కెట్ వీధులను ఇతర రహదారులను వడ్డేసు సంస్థల తోడ్పాటుతో అయా ప్రాంతాలలోని స్థానిక ప్రజల పారిశుద్ధ్యం చేస్తారు.

ప్రభాత భేరీలు, తలవ చిత్రాల ప్రదర్శనలు, పోస్టర్ల ప్రచారం, రేడియో కార్యక్రమాలుకూడా ఈ కార్యక్రమంలో ఒక భాగంగా వున్నవి

ఒరిస్సా కొత్త మంత్రివర్గం నియామకం

భువనేశ్వర్, అక్టోబర్ 2— ఒరిస్సా కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ కొత్త నాయకుడు శ్రీ బిరేన్‌మిత్రాను రాష్ట్ర ముఖ్యమంత్రిగా గవర్నర్ డాక్టర్ ఎ. ఎన్. కోస్లా నేడు నియమించారు.

ఈ మేరకు నేటి ఉదయం ఇక్కడ రాజభవన్ నుంచి ఒక ప్రకటన వెలువడింది.

శ్రీ మిత్రా వలహాపై మరి ఎనిమిది మంది మంత్రులను, అయిదుగురు ఉపమంత్రులను కూడా గవర్నర్ నియమించినట్టు ఈ ప్రకటనలో తెలియజేశారు

ఎనిమిది మంది మంత్రుల పేర్లు యివి: శ్రీయుతులు నీలమణి రౌత్రే ఎస్ త్రిపాఠి, సత్యనారాయణ మహంతి, డాక్టర్ పి. వి. జగన్నాథరావు, హరిహర సింగ్ మరదరాజ్, బృందావన్ నాయక్, టి సంగన్న, వనమాలి పట్నాయక్.

అయిదుగురు ఉప మంత్రులు వీరు: శ్రీయుతులు ప్రహ్లాద్ మల్లిక్, వీర విక్రమాదిత్య సింగ్ వరేహా, శ్రీమతి సరస్వతి ప్రధాన్ శ్రీ సంతోష్‌కుమార్ సాహు శ్రీ చంద్రమోహన్ సింగ్.

శ్రీ నీలమణి రౌత్రే ఒరిస్సా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ ఉపనాయకుడుగా వుంటారని తెలుస్తున్నది.

కొత్త మంత్రివర్గం నేటి సాయంకాలం ప్రమాణ స్వీకారం చేస్తుంది.

పారిస్‌లో ప్రపంచ రోదసీ కాంగ్రెసు సమాప్తి

పారిస్, అక్టోబర్ 2— అంతర్జాతీయ రోదసీ కాన్ఫరెన్సుల 14 వ సమావేశం నిన్న సాయంకాలం ఇక్కడ సమాప్తమైంది. ఈ సమావేశానికి ప్రపంచమంతటినుంచి పోలియట్ గగనవీర చేత యూరీ గగారిన్ సమేతంగా దాదాపు వెయ్యిమంది రోదసీ నిపుణులు హాజరైనారు.

బ్రిటన్‌లో ఇండియన్ హైకమిషనరు శ్రీ ఎం. సి. చాగ్లా అక్టోబరు 2 వ తేదీ ఉదయం లండన్‌నుంచి విమానంలో బొంబాయి చేరుకొన్నారు.

కామరాజ్ పథకం

గాంధీజీ సిద్ధాంతాలకు విస్తృత రూపమని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 2—

గాంధీజీ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజలు క్రమేపీ విస్మరిస్తున్నారని, ఆయన జయంతి వంటి సందర్భాలలో నైనా ఆయన బోధలను పునరుద్ఘాటించడం అవసరమని ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ చెప్పారు.

గాంధీజయంతి చాలా విచిత్రమైనదని ఎందువల్లనంటే ఈనాడు ఆ మహాత్ముని సిద్ధాంతాను మనవం చేసికొనడానికి అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు.

మహాత్ముని 95వ జయంతి సందర్భంగా గాంధీభవన్‌లో జరిగిన సభలో ఆర్థికమంత్రి ప్రసంగిస్తూ, కామరాజ్ పథకాన్ని మనం అనుసరించి ఆచరణలో పెడుతున్నామని చెప్పారు.

ఈ పథకం కొత్తదేమీ కాదని గాంధీజీ సిద్ధాంతాలకు ఇది విస్తృత రూపం మాత్రమేనని ఆయన అన్నారు.

అధికార వ్యామోహానికి కామరాజ్ పథకం గొడ్డలి పెట్టువంటిదని ఆయన పేర్కొన్నారు.

గాంధీజీ త్యాగాన్ని, సహనాన్ని ఉద్బోధించారని ఆయన తనను సామాన్య మానవునితోపోల్చుకొని తద్వారా ఉన్నతలక్ష్యాలను సాధించే వారని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు

స్వామి రామానందతీర్థ మాట్లాడుతూ, ఈనాడు ప్రతి సిద్ధాంతాన్ని అమలు జరపడానికి ముందు వాదనాహంగామా చేస్తున్నారని. అయితే ఇలా చేయడంవల్ల ఏమీలాభంలేదని అసిద్ధాంతాన్ని సంకల్ప బుద్ధితో ఆచరణలో పెట్టాలని చెప్పారు.

ఊరకనే సభలు, సమావేశాలు జరిపి అమలు విషయాన్ని విస్మరించడంకంటె ఆచరణలో పెట్టడం వాంఛనీయమని గాంధీజీ బోధించినది ఇదేనని ఆయన అన్నారు.

మహాత్ముడు మానవ జీవితంలోని ప్రతి పట్టాన్ని కూలంకషంగా పరిశీలించి ఉపాత్తీకరించారని ఆయన చెప్పారు.

కామరాజ్ పథకం గొప్పదని ఆయన అన్నారు

పండిట్ నరేంద్రజీ మాట్లాడుతూ. మానవుని అన్ని విధాలా అభివృద్ధి చేసినట్టయితే అతడే దేశాన్ని పురోగమింప జేస్తాడని మానవుని వ్యక్తిత్వాన్ని, నైతిక విలువలను పెంపొందింపజేయాలని చెప్పారు.

ఈ పథకం పర్యవేక్షణ మండలి, ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ మొదలైన సంస్థలు సంయుక్తంగా ఏర్పాటు చేశాయి.

జంట నగరాలలో నేడు గాంధీజీ 95వ జన్మ దినోత్సవాన్ని, జాతీయ పారిశుద్ధ్య దినోత్సవాన్ని జరిపారు. ఇదేసందర్భంలో వన్యమృగ సంరక్షణ వారోత్సవాలకు కూడా ప్రారంభోత్సవం జరిగింది.

రాష్ట్ర సర్వోదయ మండలివారు ఏర్పాటు చేసిన "అఖండ సూత్రయజ్ఞం"తో గాంధీ జయంతి ప్రారంభమైనది. పలుచోట్ల బహిరంగ సభలు జరిగినవి.

ఉదయం డిప్యూటీ మేయర్ శ్రీ కొండల రెడ్డి సికిందరాబాద్‌లోని మహాత్మాగాంధీ రోడ్డులో వున్న జాతిపిత విగ్రహాన్ని వేలాది ప్రజల సమక్షంలో పూలమాలలతో అలంకరించారు.

చిక్‌గూడాలో జరిగిన స్కూలు విద్యార్థుల సమావేశంలో శ్రీ కొండలరెడ్డి మాట్లాడుతూ యువతరం వారు బాపూజీ ఆశయాలను అనుగుణంగా నడవాలని ఉద్బోధించారు.

కార్పొరేషన్ తరపున జంట నగరాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు.

సికిందరాబాద్‌లో శ్రీ కొండల రెడ్డి, హైదరాబాద్‌లో ఆరోగ్య పంపు అధ్యక్షుడు శ్రీ బి. ఎం రాజు ఈ కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు.

14 వార్డులలో అక్టోబర్ 16 వ తేదీ వరకు పారిశుద్ధ్య కార్యక్రమాలను అమలు జరపుతారని, ఇవరిలోజన, పారిశుద్ధ్యాన్ని తక్కువగా నిర్వహించిన వార్డు వారికిబహుమతి యిస్తారని మునిసిపల్ అధికారుల ద్వారా తెలియ వచ్చింది.

డాక్టర్ తురబ్ అలీ అధ్యక్షతన జయల్ ఉలేమా వారు కూడా బషీరాబాద్‌లో గాంధీ జయంతిని జరిపారు.

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల సంస్థ తరపున ఖాదీ హుండీలను విక్రయించారు.

వన్య మృగ సంరక్షణ వారోత్సవం సందర్భంగా ఈ నెల అరవ తేదీన గవర్నర్ శ్రీ త్రివేగేష్ మీర్ ఆలం పార్కువద్ద జూలాజికల్‌గార్డెన్స్‌కు ప్రారంభోత్సవం చేస్తారు.

ఇంత వరకు పబ్లిక్ గార్డెన్స్‌లో వుంచిన వన్య మృగాలలో చాలవరకు కొత్త జూకు తరలించారు.

బీహార్ కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం

పాట్నా, అక్టోబర్ 2— శ్రీ కృష్ణవల్లభ సాహే నాయకత్వాన 20 మంది సభ్యులుగల బీహార్ కొత్త మంత్రివర్గం నేటి మధ్యాహ్నం ఇక్కడ రాజభవన్‌లో ప్రమాణ స్వీకారం చేసింది.

రాష్ట్ర గవర్నరు శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్ ప్రమాణ స్వీకారాలు చేయించారు.

ఈ 20 మందిలోను 11 మంది మంత్రులు కాగా మిగిలినవారు స్టేట్ మంత్రులు.

నేడు ప్రమాణస్వీకారంచేసిన మంత్రులు వీరు:

శ్రీయుతులు కృష్ణవల్లభసాహే, ముంగేరిలాల్, బీరేంద్ర పటేల్, సత్యేంద్ర నారాయణ్‌సిన్హా, మహేష్ ప్రసాద్‌సిన్హా, అబ్దుల్ కయూం అన్సారీ, జఫార్ ఇమామ్, సుశీల్ కుమార్ బాగే రామ్ లక్ష్మణ్‌సింగ్ యాదవ్, హరినాథ్ మిశ్రా, శ్రీమతి సుమిత్రాదేవి.

స్టేట్‌మంత్రులు:

శ్రీయుతులు దరోగాలాల్ దాస్, అంబికా శరణ్ సింగ్, జవర్ కిశోర్ సిన్హా, గిరీష్ తివారీ, బారియర్ హేమ్‌బ్రోమ్, బాలేశ్వర్ రామ్ శివశంకర్ సింగ్, రఘువేంద్ర నారాయణ సింగ్, సహదేవ్ మెహతా.

ఉత్తర ప్రదేశ్ కొత్త మంత్రివర్గం

ముఖ్యమంత్రిగా శ్రీమతి కృపలానీ ప్రమాణ స్వీకృతి

లక్నో, అక్టోబర్ 2 — ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీమతి సుచేత కృపలానీ నేటి ఉదయం ప్రభుత్వ భవనంలో ప్రమాణ స్వీకారం చేశారు

ఇండియాలో రాష్ట్ర మంత్రి వర్గానికి ఒక మహిళ నాయకత్వం వహించడం ఇదే ప్రథమం.

కొత్త మంత్రివర్గంలోని మరి నలుగురు సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.

వీరు పాత మంత్రివర్గంలో సభ్యులుగా వున్నారు. వారి పేర్లు ఇవి: శ్రీ హుకుం సింగ్, గిరిధరలాల్, శ్రీ హరిగోవింద్ సింగ్ శ్రీ మజఫర్ హసాన్.

నీలిచేత గవర్నర్ శ్రీ విశ్వనాథదాస్ రాజభవనంలో జరిగిన ఉత్సవంలో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ ఉత్సవానికి ముఖ్యమంత్రిగా పదవీ విరమణ చేసిన శ్రీ సి బి గుప్తా సమేతంగా పలువురు ప్రముఖులు హాజరైనారు.

శ్రీమతి సుచేత కృపలానీని గవర్నర్ అభినందిస్తూ, ముఖ్యమంత్రిగా ఒక మహిళను ఎన్నుకొనడం ద్వారా ఉత్తర ప్రదేశ్ ఆదర్శ ప్రాయం కాగలిగిందన్నారు.

తన గురుతర బాధ్యతల నిర్వహణలో సహకరణ పూర్తి సహకారాన్ని ఆమె పొందగలదని ఆశిస్తున్నానని కూడా గవర్నర్ తెలిపారు.

శ్రీమతి కృపలానీ సమాధానమిస్తూ తనపై రాష్ట్ర ప్రజలు గురుతర బాధ్యతలను వుంచారని, తన సహచరుల సహకారంతో ధైర్యంగా ప్రజలకు సేవ చేయడానికి శాయశక్తులా పాటుపడగలమని తెలిపారు.

గాంధీజీ బోధనలు

విద్యార్థులు అనుసరించాలని శ్రీ లాల్ బహదూర్ ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబరు 2— విద్యార్థులు మహాత్మాగాంధీ బోధనలను అనుసరించాలని మాజీ హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ ఉద్బోధించారు

ఇక్కడి దయాల్‌సింగ్ కాలేజి విద్యార్థుల సభలో మాట్లాడుతూ అహింసా విధానంపై పిరికితనానికి మారుపేరని పొరపాటు పడరాదని తెలియజేశారు.

యువకులు తమపై గల బాధ్యతలను గుర్తించాలని, క్రమశిక్షణ అలవరచుకొనాలని శ్రీ శాస్త్రి ఉద్బోధించారు.

దారిద్ర్య నిర్మూలన. మూడవ ప్రపంచ యుద్ధం నివారణ. ఈ రెండే నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలని తెలిపారు.

దారిద్ర్యం ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా ఖండాలలో తీవ్ర స్థాయిలో వున్నదని పెనుకబడిన దేశాల అభివృద్ధికి అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు ఇతోధికంగా తోడ్పడడం అవసరమని ఆయన వాక్రుచ్చారు.

ప్రపంచ రాజకీయ రంగంలో ప్రప్రథమంగా అహింసా సిద్ధాంతాన్ని ప్రబోధించి, ఆచరణలో పెట్టినవాడు మహాత్మా గాంధీయేనని శ్రీ లాల్‌బహదూర్ ఉద్ఘాటించారు.

అభ్యుదయ పథంలో ఆంధ్ర ప్రదేశ్

క్రమ పద్ధతిలో పురోగమిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వివరణ

విజయవాడలో సమగ్ర పాలనరథరా పథకానికి ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, అక్టోబర్ 2—

అభివృద్ధి పథకంలో ఆంధ్రప్రదేశ్ అడుగులో అడుగువేస్తూ, ముందుకు పోతున్నదని, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేటి సాయంత్రం ఇక్కడ పాలనరథరా పథకం ఫ్యాక్టరీ భవనానికి శంకుస్థాపన చేస్తూ పేర్కొన్నారు.

ఈ భవన నిర్మాణానికి 37 75 లక్షల రూపాయలు వ్యయం కాగలదని అంచనా. ఈ భవనంలో 75 లక్షల రూపాయల విలువగల యంత్ర పరికరాలను మేర్పాటుచేస్తారు.

భవన నిర్మాణస్థలానికి ముఖ్యమంత్రిగానే, బాసటు తీర్చిన బాల, బాలికలు స్వాగతం యిచ్చారు.

పాలనరథరా పథకం నిర్వహణలో జరగుతున్న జాప్యం విషయం ముఖ్యమంత్రి ప్రస్తావించి, త్వరితగతిని అభివృద్ధి కార్యక్రమాలను అమలుజరపాలని, ఫలితాలను సాధ్యమైనంత స్వల్పవ్యవధిలో చేకూర్చాలని, ఈ లక్ష్యంతో దీక్షయుతంగా కృషి చేయాలని అన్నారు.

భవన నిర్మాణం అనతికాలంలో పూర్తి అయి, ప్రారంభోత్సవ శుభసమయం అసన్నమవుతుందని ఆశిస్తున్నానని ఆయన అన్నారు

నాలుగుకోట్ల రూపాయలకుపైగా వ్యయమయ్యే భారీ ప్రాజెక్టును నెలకొల్పడానికి అన్ని వసతులు వున్న అనువైన స్థలాన్ని ఎన్నిక చేయడం జరిగిందని, కాగా ఈ పథకం జయప్రదం కాగలదని భావిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు.

ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా వుండే విధంగా దీనిని నిర్వహించాలని ఆయన అభ్యర్థించారు. ఆ స్ఫూర్తే ఆంధ్రప్రదేశ్ గర్వపడగలదని అన్నారు.

ఏ లక్ష్యాన్ని సాధించడానికైనా ప్రజలలో ఉత్సాహం, పట్టుదల అవసరమని ముఖ్యమంత్రి ఈ సందర్భంలో పేర్కొన్నారు.

లోకంతీరు

"నిర్బంధ పొదుపు తీసేశారే! బచ్చాం. ఇదివరకు, ఆ వంక పెట్టి, యింటివద్దనుంచి డబ్బు తెప్పించుకొనేవాణ్ణి!"

కృష్ణా జిల్లా ముదినేపల్లి గ్రామంలో కీర్తిశేషులు శ్రీ ఎర్నేని చలమయ్యగారి జ్ఞాపకార్థం నిర్మించిన పశువుల ఆస్పత్రి కొత్త భవనాలకు మొన్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరుపుతున్న చిత్రం

మద్రాసు :

భక్తవత్సలం మంత్రివర్గం ప్రమాణస్వీకారం

మద్రాసు, అక్టోబర్ 2—

మద్రాసు రాష్ట్రంలో శ్రీ ఎం. భక్తవత్సలం నాయకత్వాన ఏర్పడిన కొత్త మంత్రివర్గం చేత నేటి మధ్యాహ్నం సెక్రటేరియట్‌లోని కాబినెట్ రూమ్‌లో గవర్నర్ శ్రీ విష్ణురామ్ మేధీ ప్రమాణ స్వీకారం చేయించారు.

మొట్ట మొదట శ్రీ భక్తవత్సలం చేత గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. మొత్తం ఎనిమిది మందితో కూడిన కొత్త మంత్రివర్గంలోని మరి ఆరుగురు సభ్యులు కూడా నేడు పదవీ స్వీకారం చేశారు.

ఐక్యరాజ్య సమితి అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ సమావేశంలో పాల్గొనడానికి న్యూయార్క్ వెళ్లిన శ్రీ ఆర్. వెంకట్రామన్ అక్టోబర్ మూడవ వారంలో ఇక్కడికి తిరిగి వచ్చినప్పుడు ప్రమాణ స్వీకారం చేస్తారు.

దాదాపు 18 నిమిషాలపాటు జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన వారిలో శ్రీ కె కామరాజ్, కేంద్ర ప్రభుత్వం ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టర్ కె ఎల్. రావు, కేంద్ర ప్రభుత్వ గనులు, ఇంధనం శాఖ మంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్ వున్నారు.

నేడు ప్రమాణ స్వీకారంచేసిన మంత్రులు వీరు: శ్రీయుతులు వి. కక్కన్, వి. రామయ్య, శ్రీమతి జ్యోతి వెంకటాచలం, శ్రీ ఎన్. ఎస్. ఎస్. మన్నాడియార్. శ్రీ జి. భువరాహన్, శ్రీ ఎస్. ఎం. ఏ. మజీది.

టొబాగోలో పెను తుపాను

17 మంది మృతి

మియామి (ఫ్లారిడా), అక్టోబర్ 2— టొబాగో దీవిలో నిన్న తుపాను సంభవించినదని, దాని ఫలితంగా కనీసం 17 మంది మరణించారని, కొన్ని వందలమంది గాయపడ్డారని నేడిక్కడకు వార్తలు చేరాయి

కొన్ని వేలమంది ప్రజలు నిర్వాసితులైనారు. చాలా ఇళ్ళు, హోటళ్ళు ధ్వంసమైనవి.

1952 గనుల చట్టం, 1957 గనుల ఖనిజాల చట్టం, 1960 ఖనిజాల చట్టం గోవా డామన్, దయ్యూ ప్రాంతాలలో అక్టోబర్ ఒకటవ తేదీ నుంచి అమలులోకి వచ్చినవి.

1963 అక్టోబర్ 3 గురువారం
శోభకృతునామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ పూర్ణిమ
పూర్ణిమ : సా॥ 10-14
ఉత్తరాభాద : సా॥ 11.27
వర్జ్యం: రా॥ 10-06నుంచి11-31వరకు

1963 అక్టోబర్ 4 శుక్రవారం
శోభకృతునామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ పాడ్యమి
పాడ్యమి : ఉ॥ 6-45
విదియ : రా॥ 8 11
రేవతి : ఉ॥ 8-44
అశ్విని : తె॥ 5-50
వర్జ్యం: రా॥ 2-25 నుంచి 3-50 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

"పాడిన పాటే"

సమితి జనరల్ అసెంబ్లీలో పాకిస్తాన్ విదేశాంగ మంత్రి తిరిగి కాశ్మీర్ ప్రసక్తిని తీసుకురాకుండా వదిలిపెట్టలేదు. ఈ సమస్య ఆరంభమైన నాటినుంచి తమ ప్రభుత్వం చేస్తున్న అభూతకల్పనలనే, అసత్యారోపణలనే ఆయన తూచ తప్పకుండా వల్లించారు.

శ్రీ భుట్టో ప్రసంగంతో ఒక విషయం స్పష్టంగా తేలిపోయింది. కాశ్మీర్ సమస్య శాంతియుతంగా, సామరస్యపూర్వకంగా పరిష్కారం కావడం పాకిస్తాన్‌కు ఎంత మాత్రం ఇష్టంలేదు. అందుచేతనే గడచిన పదిహేనేళ్ళలో జరిగిన పరిణామాలను వేటిని గుర్తించకుండా శ్రీ భుట్టో తిరిగి పాతపాటే పాడారు. దీనితో కాశ్మీర్ సమస్య 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్నట్టు తయారైంది. ప్లెబిసైట్‌కు తప్ప ఏ యితర పరిష్కార మార్గానికి తాము అంగీకరించబోమని శ్రీ భుట్టో ఖండితంగా చెప్పడం వల్ల అసలు ఏ పరిష్కార మార్గానికి పాకిస్తాన్ అంగీకరించబోదనే తేటతెల్లమవుతున్నది.

కాశ్మీర్ సమస్యలోని ప్రధానాంశం శ్రీ భుట్టో చెప్పినట్లు కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని మన్నించడం కానే కాదు; ఆయన ఆరోపణలను ఖండిస్తూ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ పేర్కొన్నట్టు కాశ్మీర్‌పై పాకిస్తాన్ చేసిన దురాక్రమణ. ఈ విషయాన్ని గుర్తించ నంతకాలం సమస్య పరిష్కారం కావడం అసంభవం.

కొన్ని షరతులకు లోబడి కాశ్మీర్‌లో ప్రజాభిప్రాయ నిర్ధారణకు ఇండియా అంగీకరించింది. పాకిస్తాన్ తన దురాక్రమణను ఉపసంహరించుకొనడం, కాశ్మీర్‌నుంచి తన సేనలను తీసివేయడం వీటిలో ముఖ్యమైంది. ఆ షరతు నెరవేరిన తర్వాతనే ప్లెబిసైట్ ప్రసక్తికి ఇండియా ఒప్పుకొన్నది. రాజ్యాంగం రీత్యా కాశ్మీర్ ఇండియన్ యూనియన్‌లో విలీనమైనందు వల్లనే ఇండియా ఈ షరతు విధించింది. దీన్ని ఇంతకాలంగా పాకిస్తాన్ నెరవేర్చనేలేదు. అందుచేత సమితి తీర్మానాలను ఇండియా ఉల్లంఘించిందనే ప్రశ్నే ఉత్పన్నం కాదు.

అయితే, ఆ తర్వాత కాశ్మీర్ ప్రతిపత్తిలో, పరిస్థితిలో మరిన్ని మార్పులు జరిగాయి. పాకిస్తాన్ ఆక్రమణలో వున్నభాగం మినహా మిగతా కాశ్మీర్ భూభాగం ఇండియాలో మరింత సన్నిహితంగా విలీనమైంది. రాజకీయంగా, ఆర్థికంగా అది ఇండియన్ యూనియన్‌నుంచి విడదీయరాని అంతర్భాగమైంది. మిగతా భారత రాష్ట్రాలనెనే కాశ్మీర్ కూడా ఇప్పటికి మూడుసార్లు స్వేచ్ఛగా జనరల్ ఎన్నికలు జరుపుకొన్నది; మిగతా భారతదేశంవలెనే ప్రజాస్వామిక పద్ధతిలో ఆర్థికాభివృద్ధికి కృషి సాగిస్తున్నది.

అంతేకాదు; ఇండియాపై చైనా దాడి జరిపిన తర్వాత పాకిస్తాన్ చర్యలవల్ల కాశ్మీర్ ప్రతిపత్తి మరింత మార్పు చెందింది. సరిహద్దు ఒడంబడిక పేరిట పాకిస్తాన్ తన ఆక్రమణలోని కాశ్మీర్‌లో కొంత భాగాన్ని చైనాకు కట్టబెట్టింది. ఈ ఆక్రమ చర్యతో మొత్తం కాశ్మీర్ సమస్య స్వరూపమే మారిపోయింది. అందుచేతనే, దానికి ఏకైక పరిష్కారమార్గంగా, కొద్ది మార్పులతో యుద్ధ విరమణ శ్రేణి ప్రాతిపదికపైననే సరిహద్దును స్థిరపరచుకోవచ్చునని ఇండియా సూచించింది. ఈ సూచన సయితం పాకిస్తాన్‌కు సమ్మతం కాలేదు.

ఇంత చరిత్ర జరిగిన తర్వాత, పాకిస్తాన్ తిరిగి ప్లెబిసైట్ పాటనే పాడడంలో అర్థం ఏమిటి? కాశ్మీర్ వివాదాన్ని శాశ్వత ప్రతిష్టంభనలో పడవేయడమే కాదా? ఉభయ దేశాల మధ్య ఉద్రిక్తతకు శాశ్వత కారణాన్ని కల్పించడమే కాదా? ఈ సాకుతో ఇండియాకు పశ్చిమ రాజ్యాల నుంచి తగు ఆయుధ సహాయం అందకుండా చేయడమే కాదా? అటు చైనాను, ఇటు తనను ఏక కాలంలో ఎదుర్కొనవలసిన పరిస్థితిని ఇండియాకు కల్పించడమే కాదా?

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ వేసిన ఒక సూటి ప్రశ్నకు శ్రీ భుట్టో సమాధానం చెప్పనేలేదు. ఆమె వేసిన ప్రశ్న ఇది: తమ దేశంలో జనరల్ ఎన్నికలు జరపకుండా, తమ ప్రజలకు స్వయం నిర్ణయాధికారం లేకుండా చేసిన పాకిస్తాన్ ప్రభుత్వం కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికారం పట్ల ఎందుకింత మమకారం చూపుతున్నది? దీనికి సమాధానం శ్రీ భుట్టో చెప్పకపోయినా శ్రీమతి విజయలక్ష్మి పండిట్ తామే చెప్పారు; కాశ్మీర్‌ను సైనిక బలంతో వశపరచుకొనడానికి పాకిస్తాన్ మొదట ప్రయత్నించింది. ఆ ప్రయత్నంలో విఫలమైన తర్వాతనే కాశ్మీర్‌లో ప్లెబిసైట్ అని పాట ప్రారంభించింది.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ ప్రసక్తి ఇక లేనే లేదని ఇండియా ఎన్నడో తేల్చి చెప్పింది. అయినప్పటికి అదే మాటను పాకిస్తాన్ పదే పదే వల్లించడం ఇండియాపై పశ్చిమ రాజ్యాలచే ఒత్తిడి చేయించడానికే కాని, అట్టి ఒత్తిడికి ఇండియా ఎన్నడు లొంగబోదని పాకిస్తాన్, పశ్చిమ రాజ్యాలు ఇకనైనా గుర్తించడం మేలు.

రాజ్యసభ సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 2 — రాజ్యసభ వచ్చే సమావేశం నవంబర్ 18 వ తేదీనుంచి డిసెంబర్ 20 వ తేదీ వరకు జరుగుతుందని నిన్న ఇక్కడ అధికారపూర్వకంగా ప్రకటించారు.

"సోవియెట్ ప్రజలతో మీ స్నేహాన్ని పటిష్ఠం చేసికొనండి"

—చైనీయులకు "ప్రావ్దా" విజ్ఞప్తి

మాస్కో, అక్టోబర్ 2—

సోవియెట్ ప్రజలతో తమ స్నేహ, సహకారాలను పరిరక్షించుకొనాలని, పటిష్ఠం చేసుకొనాలని "సోదర చైనా ప్రజలకు" రష్యన్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దా నిన్న విజ్ఞప్తి చేసింది.

మొట్టమొదటిసారిగా ప్రావ్దా నిన్న చైనీస్ నాయకులను విమర్శించి సోవియెట్ ప్రజల పట్ల చైనీస్ ప్రజలలో విద్వేషాన్ని, అవిశ్వాసాన్ని రెచ్చగొట్టడానికి యత్నిస్తున్నారని విమర్శించింది.

"సోదర చైనీయుల జాతీయ దినోత్సవం" అన్న శీర్షిక క్రింద వ్రాసిన ఆ వ్యాసంలో పూర్తిగా ఆ దేశ ప్రజలను గురించే వ్రాశారు.

ఈ వ్యాసానికి ప్రాముఖ్యం కలదని పరిశీలకులు భావిస్తున్నారు.

సోవియెట్-చైనా ప్రజల మధ్య స్నేహ సంబంధాలను విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నిస్తున్నప్పటికీ, చైనా ప్రజలతోను, తదితర సోషలిస్టు దేశాలతోను సోదర సంబంధాలను పరిరక్షించుకొంటూ, వాటిని దృఢతరం చేసుకొనాలనే సోవియెట్ యూనియన్ వాంఛిస్తున్నదని ఆ వ్యాసంలో పేర్కొన్నారు

ఐక్యరాజ్య సమితిలో చట్టరీత్యా చైనాకు గల హక్కులను సోవియెట్ యూనియన్ బలపరుస్తున్నదని ఆ వ్యాసంలో నొక్కి చెప్పారు.

చైనా నాయకులకు, సోవియెట్ యూనియనుకు మధ్యగల ప్రస్తుత సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ "ప్రావ్దా" ఇలా వ్రాసింది:

"ప్రపంచంలో మొట్టమొదటి సోషలిస్టు రాజ్యంపట్ల ప్రజలలో విద్వేషాన్ని, అవిశ్వాసాన్ని రెచ్చగొట్టడానికి కొంతమంది యత్నిస్తున్నందుకు సోవియెట్ ప్రజలు అందోళనను, గాఢ వంతాపాన్ని వెలిబుచ్చడం మినహా ఏమీ చేయలేరు. అట్టి ప్రయత్నాలను చైనీస్ ప్రజలు నిర్వీర్యం చేయగలరని సోవియెట్ ప్రజలు ఆశిస్తున్నారు.

"ఒకే లక్ష్యంగల సోవియెట్ ప్రజల స్నేహం వల్ల చైనా ప్రజలు విశ్వాసం వెలిబుచ్చగలరని మేము గట్టిగా నమ్ముతున్నాము"

సోషలిజం, శాంతి అవిభాజ్యమని చైనా ప్రజలకు, ప్రపంచంలో యావన్మందికీ తెలుసునని ఆ పత్రిక పేర్కొన్నది.

వివిధ సాంఘిక వ్యవస్థలుగల దేశాల మధ్య శాంతియుత సహజీవనం అని మొట్టమొదటిసారిగా వివాదం రావడానికి సోవియెటే కారణమని ఆ పత్రిక స్పష్టంచేసింది

లెనిన్టు శాంతి విధానాలను ప్రతిపాదిస్తున్నవారు అంతర్జాతీయంగా తమ సలుకు బడివి కోల్పోతున్నారు, ప్రపంచంనుంచి వెలివేయబడుతున్నారని ప్రావ్దా పేర్కొన్నది.

ఇజ్వెస్తియా విమర్శ

చైనా నాయకులను గట్టిగా విమర్శిస్తూ సోవియెట్ ప్రభుత్వ వార్తా పత్రిక "ఇజ్వెస్తియా" ఇలా వ్రాసింది:

"సోవియెట్, చైనా ప్రజల మధ్య పోరర, స్నేహ సంబంధాలను విచ్ఛిన్నం చేయడానికి చేసే యత్నాలన్నీ వివరంకాక తప్పదని మా ప్రజలు దృఢంగా విశ్వసిస్తున్నారు సోషలిజం, కమ్యూనిజం, శాంతిని నుస్థిరం చేయాలన్న ఏకైక లక్ష్యంతో రష్యా, చైనాలు సంయుక్తమైనవి."

"చైనీస్ నాయకుల విధానాలు అవాస్తవికమైనవి"

చైనీస్ నాయకులు చెబుతున్న "పురోగమన విధానాలు" అవాస్తవికమైనవని 1963 సోవియెట్ గ్రంథంలో విమర్శించారు

ఈ గ్రంథంలో సినో-ఇండియన్ సరిహద్దు వివాదాన్ని గురించి కూడా వివరంగా వ్రాశారు ఇండియాను గురించి ఈ గ్రంథంలో నలుగు పేజీలు కేటాయించగా 1962 లో చైనాతో జరిగిన పరిణామాలకు రెండు పేజీలు మాత్రమే కేటాయించారు.

ఈ గ్రంథంలో చైనాకు "సోషలిస్టు తరహా రాజ్యం "అనివర్ణిస్తూ తూర్పు ఐరోపా రాజ్యాలను "సోషలిస్టు దేశాలు" అని పేర్కొన్నది.

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థ లోపించినవని ఆ గ్రంథం పేర్కొన్నది.

చైనా ఆర్థిక వ్యవస్థను గురించి ప్రస్తావిస్తూ ఆ గ్రంథం ఇలా వ్రాసింది:

"ముందుకు పురోగమించాలన్న చైనా నాయకుల అవాస్తవికమైన విధానంవల్ల చైనా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. ఆర్థిక వ్యవస్థ నిర్వహణలోపాలు, ఆర్థిక చట్టాలు, సోషలిజం అవసరాలను వరిగణనలోకి తీసుకొనకుండా ప్రణాళికలను రూపొందించడం ప్రకృతి వైపరీత్యాలు, రష్యా, తదితర సోషలిస్టు దేశాలతో ఆర్థిక సంబంధాలను తెగతెంపులు చేసికొనడం చైనా ఆర్థిక వ్యవస్థ గొప్ప చిక్కులను ఎదుర్కొనడానికి ముఖ్యకారణం.

"తన సొంత శక్తి ద్వారా ఆర్థిక వ్యవస్థ నిర్మాణం అన్న వివాదం క్రింద చైనా నాయకులు తమ దేశంలో వనరుల వినియోగాన్ని గురించి చైనా నాయకులు అంతగా చేయలేదు"

1962 లో చైనాలో పారిశ్రామికాభివృద్ధి గురించి ఆ గ్రంథం ఇలా వ్రాసింది:

"వ్యవసాయం దేశ అవసరాలను పరిపూర్తి కరంగా తీర్చలేకపోవడమే కాదు, వ్యవసాయోత్పత్తి కేంద్రాలను, ప్రజా కమ్యూనులుగా మార్చే సందర్భంలో కూడా కొన్ని పొరపాట్లు చేసిన పరిణామంగా ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది. దాని పరిణామం పరిశ్రమలకు కావలసిన వ్యవసాయ ముడి వస్తువులను సరఫరా చేయలేకపోవడమే గాక జనాభాకు నిత్య జీవితావసర వస్తువులను కూడా సమకూర్చలేక పోతున్నది.

"ప్రజల నిత్య జీవితావసర వస్తువులను సరఫరా చేయనందువల్ల కోట్లాది పట్టణ కార్మికులను చైనా నాయకులు గ్రామప్రాంతాలకు బలవంతాన పంపారు"

1962 లో చైనా విదేశాంగ విధానాన్ని కూడా ఈ గ్రంథంలో తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంలో 1963 జులై ఆగస్టు మాసాలలో చైనాను గురించి సోవియెట్ యూనియన్ ప్రచురించిన సుదీర్ఘమైన ప్రకటనలను ఉదహరించారు.

వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఇండియా అభివృద్ధి

ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చిన నాలుగు పేజీలలో 1962 లో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఇండియా సాధించిన అభివృద్ధి గురించి వ్రాశారు. వినో - ఇండియన్ సరిహద్దు వివాదంలో కలిగిన రాజకీయ పరిణామాలను కూడా ఇందులో వివరించారు.

సరిహద్దు వివాదం

సరిహద్దు వివాదాన్ని గురించి ఆ గ్రంథంలో ఇలా పేర్కొన్నారు:

"1962 అక్టోబర్, నవంబర్ మాసాలలో భారత - చైనా సరిహద్దులలో తీవ్ర సంఘర్షణలు జరిగాయి. ఈ సంఘర్షణలు పెక్కుమంది మృతికి దారితీశాయి. దీని పరిణామంగా ఇండియా ఆలీన విధానం పశ్చిమ రాజ్యాలలోను, ఇండియాలోను అభివృద్ధి విరోధక శక్తుల తీవ్ర దాడులకు గురైనది. పశ్చిమ దేశాలవలెగాక అమెరికా, తదితర సోషలిస్టు దేశాలు, ఆలీన రాజ్యాలు భారత చైనా వివాదం శాంతియుతంగా పరిష్కారం కావాలని కోరాయి భారత ప్రభుత్వం సంప్రదాయసిద్ధంగాను అనువరిస్తున్న విదేశాంగ విధానాన్ని బలపరచడం జరిగింది.

ఈ సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కారం కావడానికి రష్యా కాయకక్షులా కృషి చేసింది. ప్రపంచ శాంతి దృష్ట్యా ఈ వివాదం శాంతియుతంగా పరిష్కరించుకొనవలసిన అవసరాన్ని గురించి సోవియెట్ యూనియన్ నాయకులు, దాని ప్రతినిధులు పదే పదే చెప్పారు.

ఇండో-పాక్ సంబంధాలు

ఇండో-పాకిస్తాన్ సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ 1962 లో ఈ రెండు దేశాల మధ్య ఉద్రిక్తత కొనసాగిందని ఆ గ్రంథం పేర్కొన్నది.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ఒక మధ్యవర్తిని నియమించాలన్న ప్రెసిడెంట్ కెనెడీ ప్రతిపాదనను ప్రధాని నెహ్రూ 1962 జనవరిలో త్రోసిపుచ్చారు. మూడవ పక్షం జోక్యం లేకుండా రెండు దేశాల ముఖ్యులు సంప్రతింపుల ద్వారా మాత్రమే ఈ సమస్య పరిష్కారం కావాలని ప్రధాని నెహ్రూ ప్రకటించారు.

సినో - పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం: ఇండియా నిరసన

చైనా, పాకిస్తాన్‌లు చేసుకొన్న సరిహద్దు ఒప్పందానికి ఇండియా సంపన్న నిరసనను గురించి ఆ గ్రంథంలో ఇలా పేర్కొన్నారు:

"పాకిస్తాన్ బలప్రయోగం ద్వారా ఆక్రమించిన కాశ్మీర్ భూభాగం విషయంలో చైనాతో సరిహద్దు ఒప్పందం చేసుకొనడానికి పాకిస్తాన్‌కు చట్టరీత్యా హక్కులేదని 1962 మే, డిసెంబర్ మాసాలలో భారత ప్రభుత్వం స్పష్టం చేసింది."

1962 లో ఇండియాలో రాజకీయ పరిణామాలను గురించి ఈ క్రింది వాక్యాలతో ముగించారు:

"1962 నవంబర్ 26 వ తేదీన బి టి ఎస్ పెలిబిజన్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పశ్చిమ దేశాలనుంచి ఇండియాకు సైనిక సహాయాన్ని అమోదించినప్పటికీ తన ఆలీన విధానాన్ని విడనాడబోదని ప్రధాని నెహ్రూ స్పష్టం చేశారు.

సింకియాంగ్ పౌరులపై చైనా సైనికుల కాల్పులు

సింకియాంగ్‌లోని కాల్డ్జి ప్రాంతం నుంచి సోవియెట్ యూనియన్‌కు వెళ్ళడానికి అనుమతి కోరిన మూడు వందల మందిపై 1962 రెండవ భాగంలో చైనా సైనికులు కాల్పులు జరిపారని "కజకిస్తాన్ స్కాయా ప్రావ్దా" పత్రిక తాజా సంచిక వెల్లడించింది.

సోవియెట్ భూభాగంలోకి వెళ్ళడానికి అనుమతి కోరిన మూడు వందల మందిపై చైనీస్ సైనికులు కాల్పులు జరిపారని "కజకిస్తాన్ స్కాయా ప్రావ్దా" పత్రిక తాజా సంచిక వెల్లడించింది.

సోవియెట్ భూభాగంలోకి వెళ్ళడానికి అనుమతి కోరిన మూడు వందల మందిపై 1962 రెండవ భాగంలో చైనా సైనికులు కాల్పులు జరిపారని "కజకిస్తాన్ స్కాయా ప్రావ్దా" పత్రిక తాజా సంచిక వెల్లడించింది.

సోవియెట్ భూభాగంలోకి వెళ్ళడానికి అనుమతి కోరిన మూడు వందల మందిపై చైనీస్ సైనికులు కాల్పులు జరిపారని, అనేకమంది పురుషులు, స్త్రీలు, పిల్లలు చనిపోయారని ఆ పత్రిక తెలియజేసింది.

ఈ దారుణ హత్యాకాండ 1962 మే లో జరిగిందని కూడా ఆ పత్రిక వివరించింది.

చైనా జాతీయ విమోచన సైన్యం మాజీ మేజర్ జనరల్ అని చెప్పబడుతున్న జానన్ జైపోన్ తాను ఆ భూభాగం నుంచి వచ్చిన తర్వాత ఈ సంఘటన జరిగిందని చెప్పారు.

కమ్యూనిస్టు పార్టీ కార్యాలయ భవనానికి 40 మంది వెళ్ళారని, వారికి రష్యా వెళ్ళడానికి అనుమతి ఇవ్వకపోతే దాడి చేస్తామని అ పత్రిక తెలిపింది.

"సమాజంలో వివిధ అసమానత్వాలను తొలగించుకొనాలి"

దేశాభ్యున్నతికి ఇది ముఖ్యమని రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఉద్బోధ

బొంబాయి, అక్టోబర్ 2—భారతదేశం అభివృద్ధి సాధించడానికి సమైక్యం పెంపొందడం సామిక అసమానత్వాలు తొలగిపోవడం అత్యవసరమని రాష్ట్రపతి రాధాకృష్ణన్ నిన్న తెలిపారు.

బొంబాయి సంఘ సంస్కరణ సమాజం వజ్రోత్సవాలకు డాక్టర్ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేస్తూ సాంఘిక అభివృద్ధికి అవరోధాలు కల్పించే దురాచారాలకు ప్రజలు స్వస్తి చెప్పాలన్నారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో ప్రజలు సమైక్యతతో మెలగాలంటే వారు కులతత్వానికి, మత తత్వానికి స్వస్తి చెప్పాలని, అందరము ఒకటే నన్న భావాన్ని పెంపొందించుకొనాలని ఆయన ఉద్బోధించారు.

సాంఘిక సంస్కరణలను పుస్తకాలలో పేర్కొనడం సులభమేనని, అయితే అవి ఆచరణలో అవి కష్టసాధ్యమని రాధాకృష్ణన్ పేర్కొంటూ ఇంతవరకు మన దేశంలో మహిళలకు ఇవ్వబడిన స్థానం మనకు అవమానకరంగా వున్నదన్నారు.

మనలో వున్న మరొక దురాచారం అస్పృశ్యత అని, చట్టరీత్యా దీనిని నిషేధించినా ఆచరణలో ఇంకా ఈ అస్పృశ్యతా ధర్మాలను పూర్తిగా అమలుకు రాలేదని అన్నారు.

చరిత్ర ప్రసిద్ధిగన్న స్థలాలలో త్రవ్వకాలు

వ్యక్తులు జరపకుండా విరుత్సాహపరచాలని కేంద్రం సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 2—చరిత్ర ప్రసిద్ధిగన్న స్థలాలలో పురాణ వస్తువుల అన్వేషణను ప్రైవేటు వ్యక్తులు కొనసాగించడాన్ని విరుత్సాహ పరచాలని కేంద్ర శాస్త్రీయ, పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ రాష్ట్ర ముఖ్యమంత్రులకు ఒక లేఖ వ్రాస్తూ సూచించారు

చరిత్ర ప్రసిద్ధిగన్న స్థలాలలో పురావస్తువుల కోసం త్రవ్వకం వనులను ఆపివేయాలని ఆయన సూచించారు. ఈ విధంగా త్రవ్వకం పనులను ప్రభుత్వం అనుమతి లేకుండా నిర్వహించడాన్ని నిషేధించారు.

పురావస్తువుల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చట్టం చేయవచ్చునని తెలుస్తున్నది.

రైల్వేలకు వేజ్ బోర్డు ఏర్పాటు

సదరన్ రైల్వే పనివారల సంఘం విజ్ఞప్తి

మద్రాసు అక్టోబర్ 2—రైల్వేలకు శాశ్వతమైన వేజ్‌బోర్డును ఏర్పాటు చేయాలని సదరన్ రైల్వే పనివారల సంఘం కోరింది.

పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని అనుసరించి పనివారల వివాదాలను త్వరితగతిన పరిష్కరించడానికి వీలుగా స్వతంత్ర మధ్యవర్తిత్వం నిర్వహించగల యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కూడా ఈ సంఘం అభ్యర్థించింది.

కిందటి వారాంతంలో గుంతకల్లులో జరిగిన సదరన్ రైల్వే పనివారల సంఘం 44వ సమావేశంలో ఈ తీర్మానాలను ఆమోదించారు.

చైనా ప్రతినిధి వర్గానికి ఎమెన్ అధికారుల హితవు

కయిరో, అక్టోబర్ 2—ఎమెన్ రిపబ్లిక్ మొదటి వార్షికోత్సవాలలో పాల్గొనడానికి సానా వచ్చిన చైనా సుహృద్భావ ప్రతినిధి వర్గంవారు సోవియెట్ వ్యతిరేక కరపత్రాలను పంచకుండా ఎమెన్ అధికారులు నిరోధించారు.

మాస్కోతో పెకింగుకుగల సిద్ధాంత భేదాలను గురించి వివరించే కరపత్రాలను తూర్పు జర్మనీ తమతో తీసికొని వచ్చారు. ఈ కరపత్రాలు అరబ్ భాషలో ప్రచురించబడినవని, మతిలేకపోవడం వంటివి అనేకం ఎన్నో...

ఇద్దరు తెలుగు కవులు పరస్పరం రెడ్డి పాటు అఖిల భారత కవి సమ్మేళనాలకు అధ్యక్షత వహించారు.

—తెలుగు సాహిత్యం, సంస్కృతులలో పండుదనాన్ని, అందాలను రాజధానిలో వారికి ప్రతి సందర్భంలోను వారు చవి చూపిస్తూ వుండేవారు.

* * *

పదవి పదవి పెట్టి ఆంధ్ర రాజధానికి రావడం అదే మొదటిసారి....

రాజధానిలో

"ఏ గుడ్ మాన్‌గోస్"—అన్నారు కలకత్తాలోని కళాకారులంగారు, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు పదవీ పరిత్యాగం చేసి, పార్టీ సేవకోసం జయపథికి వచ్చిన సందర్భంలో, తమ సందేశం అందజేస్తూ.

డాక్టరు గోపాలరెడ్డిగా రిపుడు "ఏ మాన్..." పదవులు, (ఇబ్బంది పెట్టే) బాధ్యతలు ఆయన కిపుడు లేవు

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు ఆయన మీద ఇప్పుడొక న్యాయం రాస్తున్నారు—"ఏ గుడ్ మాన్ కిమ్స్ బాక్" అంటూ.

నిజంగానే డాక్టరు గోపాలరెడ్డిగారు బాధ్యత లన్నీ పదలిపెట్టి "ప్రజల మధ్యకు రావడం" కళాకారులకి కొత్త స్ఫూర్తి కలగడమే....

రాజధానిలో పలవైపు సాంస్కృతిక సంఘాలు మేకమై ఈ వారంలో, బహుశః రవీంద్ర భారతిలో, శ్రీ గోపాలరెడ్డిగారికి మనమైన వన్నాన్ని ఏర్పాటు చేస్తున్నాయి. "కళారంగానికి నిండైన మంచి మనిషి వస్తున్నారు. మరి....

* * *

మూరువందలేండ్లనాటి క్షేత్రయ్య .... ఏదో ఏస్పా అప్పారావుగారు, అలాంటి వారి దృష్టిలో మనకుతూ మాత్రమే వుండేవారు...దక్షిణాదివారు పదాలంటూ పాడినా అవి "కచేరీలుగానే" పాడేవారు - అనంత కృష్ణశర్మగారు చెప్పినట్టు, క్షేత్రజ్ఞుడు సాహిత్య హృదయాన్ని వారు యెత్తమాత్రం గమనించేవారు కారు...

అలాంటిది— మూడు వందలేండ్ల తరువాతనే అయితే మాత్రమేం... క్షేత్రజ్ఞుడు అఖిల భారతానికి ఆరాధ్యమూర్తి అయినాడు ....క్షేత్రజ్ఞుని కీర్తి అన్ని భాషలలోను పరిమళించింది....

—డాక్టర్ గోపాలరెడ్డి కేంద్రంలో మంత్రులుగా వుండి చేసిన సేవలు, ఇలాంటివి అనేకం ఎన్నో...

ఆయన కోసం విమానాశ్రయంలో మనమైన అభ్యాసను యెదురుచూస్తూ నేనివుంటే పరుత్వ అతి గృహం "రేక్ వ్యూ" అతిథి గృహాలు అన్ని మర్యాదలతో ఆయనను తీసుకు వెళ్ళడానికి విమానాశ్రయంలో కాచుకుని వున్నారు ....

శ్రీ గోపాలరెడ్డి. విమానం దిగి తిన్నగా "ఏ సీ" ఇంటికి వెళ్ళారు....."లేక్ వ్యూ గెస్ట్ హౌస్" కాదు కాళ్ళనే తిరిగి వెళ్ళిపోయింది.

* * *

కాంగ్రెస్ కార్యకర్తలతో ప్రసంగిస్తూ శ్రీ గోపాలరెడ్డి రామాయణంలోని ఒక పట్టాన్ని వివరించారు.

శ్రీరాముడు రాజ భోగాలను, సర్వాధికారాలను తృటి మాత్రం సేపు కూడా సందేహించకుండా పరిత్యాగం చేసి పితృవాక్యాన్ని పరిపాలించాడు....చేలాంచలాలకి తగులకోన్న గడ్డిపోచను విపర్జించినంత సునాయాసంగా శ్రీరాముడు సర్వాధికారాలను పరిత్యజించాడు అని వర్ణించాడు వాల్మీకి మహాముని.

డాక్టర్ కానూరి లక్ష్మణరావు

డాక్టరు కానూరి లక్ష్మణరావుగారికి రాజధానిలో ఇంజనీర్ల సంఘ వారు గత వారం సన్మానం చేస్తుంటే—"కె యల్. రావుగారు మంత్రి అవడం, నాకు స్వయంగా చాలా ఇబ్బంది కలిగించిం"దన్నారు శ్రీ ఎ సి సుబ్బారెడ్డి

ఎందుకంటే అయన మామూలు "యం పి."గా వున్నరోజులలో ప్రతి సందర్భంలోను "మన కేసును" అయనే వాదించేవారు.

"ఇప్పుడాయనదగ్గరకి వెడితే—ప్రాంతీయ రాజకీయాల కతీతంగా, అఖిల భారత దృక్పథంతో మాట్లాడుతున్నారు అయన" అంటారు శ్రీ ఎ సి.

నిజమే మరి. అదీ యథార్థమే...

రావుగారిని విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ శాఖ మాత్యులుగా నియామకం చేసినప్పుడు- "నెహ్రూగారికే ఇది పరీక్షసమయం"అంటూ ఒక ఆంగ్ల దినపత్రిక హెచ్చరించింది

అందుకే, డాక్టర్ రావు మొన్న రాజధానికి వచ్చినప్పుడు నదీ జలాల సమస్యను గురించి ఏమీ ప్రశ్నలు వెయ్యకద్దని ముందుగానే విలేకరులను కోరాడు.

సాంకేతిక సమస్యలను సాంకేతిక దృక్పథంతోనే చూడాలిగాని, రాజకీయాలను కలపరం మంచిదికాదనే అభిప్రాయం ఆయనది.

అయితే ఒక సుగుణం వుంది.

ఈ పై అభిప్రాయమే మన రాష్ట్ర నాయకులదీ.

ధరల దాగుడుమూతలు

రాజధానిలో ధరలు దాగుడుమూత లాడుతున్నాయి

అందుబాటులో లేకుండా పారిపోతున్న ధరలను, అదుపునే విధంగా జీతం డబ్బులను కూడా పెంచుదామనుకుంటుంటే ఆ విషయం తెలిసేసరికల్లా ధరలు మరింత దూరం, మరింత వేగంగా పారిపోతున్నాయి.

ఇది ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి అభిప్రాయం.

ప్రభుత్వం జీతాలు పెంచుతుందని చూచాయగా విన్పించేసరికే-మార్కెట్టులోని వ్యాపారులు తా ఒక్కమాటుగా ధరల బోర్డులు మార్చేసి, అంతెలుకు అంతెలు కూడేస్తున్నారట.

అందుకే వీరి బెదరంతా లేకుండా ఆర్థిక మంత్రి కన్‌స్యూమర్స్ కోఆపరేటివ్‌లను స్థాపించారు

అయితేనేం, ఇంకా "సైంధవుల" బెదరపడడం లేదని ఉద్యోగుల ప్రతినిధి శ్రీరాములుగారు హెచ్చరిస్తున్నారు.

ఏమైతేనేం పిల్లికి చెలగాటంగానే వున్నా, రాజధానిలో ఎలుకలకు మహా ప్రాణసంకటంగా వుంది.

—సుబ్బారావు

ఇండియా, చైనా సరిహద్దు వివాదం

కొలంబో రాజ్యాలు తమ కృషి కొనసాగించాలని నాసర్ సూచన

కయిరో, అక్టోబర్ 2—ఇండియా-చైనా సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి కొలంబో సదస్సు రాజ్యాలు మరింత కృషి చేయడం అవసరమని ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ సూచించారు

ఆయన నిన్న ఇక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ సెప్టెంబర్ ఎనిమిదవ తేదీ నాటి శ్రేణి వెనుకకు అన్ని సైనిక దళాలు ఉపసంహరించుకొనాలని చెప్పారు

ఇరువైపులు (చైనా, ఇండియా) యుద్ధాన్ని ప్రారంభించడానికి ముందు సెప్టెంబరు ఎనిమిదవ తేదీనాటి శ్రేణి సరిహద్దుగా వున్న దన్నారు

కొలంబో ప్రతిపాదనలపై చైనా వైఖరిని గురించి ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు నాసర్ సమాధానమిస్తూ, తాను ఈ విషయమై సంప్రదింపం ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకేతో చర్చించగలనని, సరిహద్దు వివాదాన్ని పరిష్కరించే విధంగా కొత్త మార్గాలను అన్వేషించడానికి కృషి చేయగలమని చెప్పారు

కొలంబో ప్రతిపాదనల విషయంలో చైనా వ

సాహితీ రంగం

"వైష్ణవ జనతో తేనే కహియే...."

-మహాత్ముని ఉత్తేజపరచిన మహాగీతం

పూజ్య బాపూజీ జీవించిన 79 ఏళ్ళ దీర్ఘ జీవితంలోను తనను ఉత్తేజపరచిన గీతం ఒక్కటే ఉన్నదన్నారు. అదేమిటంటే 15 వ శతాబ్దంలో జీవించిన గుజరాతీ భక్త కవి శ్రీ నరసీ మెహతా వ్రాసిన "వైష్ణవ జనతో తేనే కహియే"అనే గీతం. ఆ గీతంలో నిజమైన వైష్ణవుడనగా ఎట్టివాడో నిర్వచించినాడు నరసీ మెహతా.

"వైష్ణవ జనతో తేనే కహియే జే పీడ్
పరాయీ జాణే రే।
పరదుఃఖే ఉపకార కరే తోయే మన
అభిమాన్ న ఆణే రే॥
సకలలోక మా సహునే బందే
నిందా న కరే కేనీరే।
వాచకాచ మన నిశ్చల రాఖే
ధనధన జనకీ తేనీరే॥
సమదృష్టి నే తృష్ణా త్యాగీ
పరస్త్రీ జేనే మాత రే।
జిహ్వాథకీ అసత్య న బోలే
పరధన నవఝాలే హాథ్ రే॥
మోహ మాయా వ్యాపే నహి జేనే
దృఢ వైరాగ్య జేనా మన్‌మాంహే రే।
రామనామ శంతాలీలాగీ సకల
తీరథ్ తేనా తన మాంహే॥
వణలోభీ నే కపటరహిత చే
కామక్రోధ నివార్యా రే।
భణే "నరసైయ్యో" తేమ దరశన
కరతాం కుల ఏకోతేర్ త్యారా రే॥"

"ఎవడు పరుల బాధలను తనవిగా భావిస్తాడో ఆతడే నిక్కమైన వైష్ణవుడు. ఆతడు పరులకు చేసిన ఉపకారాన్ని గర్వంగా చెప్పుకొనడు. సర్వ జగత్తూ తనను పూజించినా దూషించినా ఆతడు లక్ష్యపెట్టడు. ఆతడు కాంతా కనకాలకు లోబడడు. అట్టి వైష్ణవుడు పరమ పూజనీయుడే కాక, తన వంశానికొక రత్నవంటి వాడు. ఆతడు పరస్త్రీల నాకాంక్షించక వారిని తల్లులుగా భావిస్తాడు. ఆతడెన్నడూ అనృతం పలుకడు. ఇతరుల ధనంపైకి తన దృష్టి పోనివ్వడు. ఆత డెట్టి దుర్వ్యసనాలకు బానిస కాడు. ఆతని మనస్సెల్లప్పుడూ భగవంతునిపై లగ్నమయి ఉంటుంది. ఆతడు భగవద్దర్శనానికై నిరంతరమూ నిరాశ మెరుగక పరితపిస్తాడు. తుచ్ఛమైన కామ్యాలకు, కోప తాపాలకు ఆతడు వశుడు కాడు. అట్టి వైష్ణవుడు సకలుటంబంగా జనన మరణ చక్రాన్ని అధిగమిస్తాడు।"

పై గీతాన్ని కొన్ని వేల పర్యాయాలు బహుశః మననం చేసి ఉంటానన్నారు బాపూ. బాపూజీ తన బాల్యంలో తల్లి పెదవుల ద్వారా ఈ మధుర గీతాన్ని విన్నారు. ఈ గీతం బాపూ అపాదమస్తకాన్ని కదల్చివేసినది. తన మనస్సుని, శరీరాన్ని, అంతరాత్మని చైతన్యవంతం చేసిన దీ గీతం. అది విశ్వప్రేమను పెంపొందింప జేసేది. అది ప్రశాంతమైనది, శుద్ధమైనది, సత్యమైనదీను; అమంగళాలు నిర్వర్యగలదీ, భౌతిక బంధనాలను విస్మరింపజేయగలదీను, వైరాగ్యాన్ని, శాంతిని, వివేకాన్ని కలిగించేది, ఆత్మజ్ఞానం కలిగించి, శరణాగతి అయి పరబ్రహ్మైక్యాన్ని చేకూర్చగలది. ఇది బాపూజీకి సూక్ష్మంగా భగవద్గీతాసారమే।

తనలోగల అంతశ్శక్తిని ఉత్తేజపరచే ఈ గీతం బాపూ జీవిత విధానాన్నే మార్చివేసినది. ఆయన ఊహలకూ చేతలకూ అది ఒక విప్లవాన్ని తెచ్చింది. ఆయన నొక మహానాయకునిగా చేయడానికి ప్రోద్బలాన్నిచ్చినదీ గీతం. బాపూలో మానసికంగానూ ఆధ్యాత్మికంగానూ సంచలనం కలిగించి, ఈ చిన్న గీతం ఉన్నత స్థితికి తీసుకు వెళ్ళనటంటే ఆశ్చర్యంగానే ఉంటుంది. దైవానుగ్రహం వలన ఎట్టి చోద్యాలైనా సంభవమే ధర్మ సంస్థాపనకై ఎవరో ఒకరిని తన పరికరంగా వాడుకుంటాయి జగదీశ్వరుడు "ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" అని అనలేదా ప్రభువు।

భక్త కవి నరసీ చెప్పిన "నిక్కమైన వైష్ణవుని" నిర్వచనం బాపూజీని ఒక పరిపూర్ణ వ్యక్తిగా చేసినది. తన కెప్పుడూ ఉన్న ఆదర్శ జీవితానికి తెరువు చూపినవిగా అయన ఈ గీతం ద్వారానే భగవంతుని ప్రార్థించినారు. సత్యవ్రతాచరణకై ఎన్ని ఇక్కట్లనైనా సహించగల శక్తి ఈ గీతమే కలిగించినది. కంటి కగుపించని ఏదో మహత్తర శక్తి పలు విధాలుగా పతనావస్థనుంచి ప్రమాదాల నుంచి గాంధీజీని కాపాడినది.

దక్షిణాఫ్రికాలో ఒక బుద్ధిమంతుడు "వైష్ణవ జనతో" గీతాన్ని మననంచేస్తూ బాపూజీ సకలాన్ని విచిత్రంగా మరచిపోయినారు అనాటి నుంచి తాను పేదరికాన్ని ఆశ్లేషణంచేసి బ్రహ్మచర్య దీక్షను పూనారు. పశ్చిమ పర్వత ప్రాంతంలో, ఏకాంత జీవితాన్ని సాగించాలని వెళ్ళిపోయినారు. జపతపాలు, నామస్మరణ చేయడానికి ఒక ఆశ్రమ నిర్మాణం చేసినారు. సామాన్య జీవనం, ఉత్తమ, ఉన్నతాశయాలను ఆయనకు అందర్శాలైనవి. తాను స్వయంగా ఒక రైతుగాను, సాలెవానిగాను, సుంగలిగాను, బోళ్ళు తుడ్చే వానిగాను, పాకీవానిగాను, పనిచేసి, కనకకు బాధ బాధికలకు విద్యాబోధన చేసే విద్య పంతులుగాను కూడా మారినారు మంచి పనికవిడగల న్యాయవాదినుంచి వినయ విధేయతలుగల రయితుగా అయన మారినా, ఈ ఆకస్మిక పరిణామం ఆయన కేవిధంగానూ చిన్నతనం అనిపించలేదు అయన నమతా దృష్టికి ఎటువంటి ఆటంకం కలగలేదు. ఎప్పుడూ శాంతంగాను, పెద వులపై చిరనవ్వు తాండవిస్తూన్నదై కనబడినాడు. ఆయ నింకా తనస్సు కొనసాగిస్తూనే ఉన్నారు. తన ఇంద్రియాలను స్వాధీనం చేసుకుందామనే ప్రయత్నంలో ఫలహారంపైనే జీవించ మొదలిడినారు. తరచుగా ఉపవాసాలుంటూండే వారు. స్థిరమైన మనో నిశ్చలత అలవర్చుకుని, మనస్సుని కట్టుదిట్టం చేసి ఏకాగ్రత అలవర్చుకున్నారు. యోగి జీవితం గడుపుతూకామక్రోధాదులను అణచివేసినారు. "వైష్ణవ జనతో" గీతం వలన అయనకు దైవ వశం సుగమమైనది. ఆమాయకులైన పిల్లలు దేవుని నమ్మినట్లు నమ్మినారాయన ఆయనకు గల అవిశ్వాసమే అకలమైన వర్యతాన్ని కదల్చి, మానవులలో ఒక మహా నాయకునిగా ఛేసినది. త్రివంద్యలలోను గాంధీజీ ప్రార్థనలు పల్పినారు. పవిత్రి "రామ" నామాన్ని ఉచ్ఛ్వాస నిశ్వాసాలలో చొప్పించినారు.

దక్షిణాఫ్రికాలో అప్పుడే సంఘర్షణ ప్రారంభమైనది. ఈ సంఘర్షణ సామాన్యమైనదికాదు. అనురికంపై దైవికం, అసత్యంపై సత్య సంఘర్షణ అది. గాంధీజీ ఈ సంఘర్షణతో ప్రేమయం పెట్టుకున్నారు. తన చుట్టూ అగ్ని జ్వలిస్తున్నది. తానసి చూస్తూ మౌనం ధరించే దెలా? భారతీయుల అగచాట్ల మూలంగా ఆయనకు దైవికమైన సతిని నెవ్వడైన వంహరించెనో లేక అపహరించినదో అతిన జాపి ఎటుల బ్రదుకువాడ, ఎడబాటు నారర్వగ జూరు, నీసె సీత జాడ తెఱపు. విశట విలుచు సీత, యద్భుత కూర్చుండు. విశట నాటలాడు, విశట దిరుగు ముత్పటించు విశట ముని కన్నియలతోడ ఇవ్వళించు నిదట బువ్వలోడి"

* * *

దీనబంధు థక్కర్‌బాపా [రచయిత: బోళ్ళ కిష్టు ప్రచురణ: హరిజన నివాస్ - కింగ్స్ వే, ఢిల్లీ-9, వెల రు. 1-25 వ వై]

కొందరి జీవితాలు మహాసదుపదేశం వంటివి. ఎడతెగకుండా పరోపకారార్థం ఎన్ని అటంకాలు వచ్చినా దాటుకొంటూ ప్రవహించడం వారి సైసర్గిక లక్షణం, అవసరాలను బట్టి ఆయా పరిస్థితులలో వారి జీవితాలు మరింతగా రాణిస్తాయి. ఆటువంటివారలే థక్కర్‌బాపా జీవిత మొకటి. పువ్వు పుట్టగానే పరిమళం తెలుస్తుందని లోకోక్తి. థక్కర్ జీవిత మలాగే చిన్నతనంనుంచి దీనజనసేవా విరతితో పరిమళిస్తూనే వచ్చింది. చదువు కొని మంచి ఉద్యోగం సంపాదించుకొని కూడా దాన్ని వదలుకొని 'పబ్లిక్ట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ'లో స్వల్ప వేతనానికి ప్రవేశించాడు. గాంధి మహాత్ముని ఆగమనం దేశంలో ఎంతమంది మహనీయులకో కార్యరంగాలు నిర్ణయించింది. ఆయా కృషులలో వారిని గాందేయులనుగా మార్చివేసింది, థక్కర్ తన కర్తవ్యతా ప్రియమైన హరిజన సేవలో నమగ్నులై పోయినారు. వారొనర్చిన సేవ అపారం. ఈ సేవలో గాంధి గారికి కుడి భుజమైనారు. నిరుపాధి మున్నగు చోట్ల అసాధారణ ధైర్య సాహసాలతో వారితో పాటు పని చేశారు. ఈ మహనీయుని జీవిత చరిత్ర సమగ్రంగా ఈగ్రంథంలో వివరింపబడింది. ఆయనతో ప్రత్యక్షానుభూతి గలవారీ గ్రంథాన్ని రచించడంలో ఒక విశిష్టత ఉంది. రచన చక్కని గద్యశైలిలో సాగింది. ఉత్తముల జీవితచరిత్రలు సామాన్యుల కద్భోధకాలు. బాలురకు మార్గదర్శకాలు. ఇంతకంటె పెద్ద పైవులో ముదింపన పతనానికి నౌచిత్య మెక్కువగా ఉండెడిది.

* * *

జీవన్ జీవితం [రచయితలు: సౌవన్ దలం, శ్రీ రమణాశ్రమం, రమణాశ్రమబోస్టు, తిరువణ్ణామలై. ఖరీదు రు. 5-00]

జీవన్ ప్రవక్త. ఆయన ప్రబోధించిన సిద్ధాంతాలు ఇప్పు డెంత అతరణతో ఉన్నవో సైవ మతం మాత్రం ప్రపంచంలో చాల

సూఫీ వేదాంత ప్రవక్త

జలాలుద్దీన్ రూమీ

పారశీక సాహిత్యం ప్రపంచ సాహిత్యంలో తగుస్థానాన్ని ఆక్రమించిన పదంలో సందేహం లేదు. ఇది "సూఫీ వేదాంత భావాల విలసితం ఈ సాహిత్యం క్రీస్తు శకం తొమ్మిదవ శతాబ్దానికి (హిజ్రీ మూడవ శతాబ్ది) వృద్ధిచెంది ప్రచారంలో వున్నదని చరిత్రకారులు భావిస్తున్నారు.

ఇందులో శాంత రస ప్రధానమగు సూఫీ వేదాంతమేగాక నవరస భరితాలైన అనేక కావ్యాలుకూడా వున్నాయి. ఇతివృత్తాన్ని అనుసరించి ఛందోలంకార పద్ధతుల నెన్నుకొనడంలో పారశీకులు ప్రజ్ఞావంతులు. 'గజల్'; 'రుబాయీ', 'మస్నవీ' వంటివి ఉదాహరణలు. 'మస్నవీ' మన 'ద్విపద'ను పోలివున్నది. ఇది ఓత సాహిత్యానికి వాడబడినది. ఇది అంత్యప్రాస నియమం కలిగిన మాత్రాబద్ధ ఛందం.

ప్రబంధాలవంటి అనేక కావ్య రచనలకుపయోగింపబడినది. "రూమ్" మాత్రం సుధూరాద్వైత ప్రతిపాదక మగు సూఫీ వేదాంత చింతనతోకూడివున్న కథా రచనకు సుయోగించినది.

జలాలుద్దీన్ రూమీ క్రీ॥శ॥ 12 వ శతాబ్ది నాడు. ఇతడు గొప్ప విద్వాంసుడు. కవి, అనేక శాస్త్రాల లోతుపాతుల నరసినవాడు, సంప్రదాయ కవిత్వాన్ని వ్రాసి విశ్రుత కీర్తి నందినాడు. ఒక వాదితడు తన్ను శిష్యులు కొలుస్తుండగా ఒంటె అంబారిపై నవారిచేస్తూ ఎక్కడికో వెడుతుంటాడు. శిష్యులు తత్తరిల్లుతూ వెనుకనే వస్తారు. కొంతమందిమాత్రం అన్య దేశాలకు వలసపోయి తమ సంస్కృతి నేటికిని నిలబెట్టుకొన్నారు. మంతాంతరులైనా కొంతమంది తమ పూర్వావనవలనువిడనాడక ద్వైతమత ప్రబోధకమైన ఇస్లాము వదిగ మించి విర్గుణుడగు పరమాత్మను పగలో పాసవచే పొందదలచినాడు. తత్కారణం చేతనే ప్రవక్త ప్రవచనాలే వేదవాక్కులని నమ్మిన మన్నీ ఖలీఫులగు మహమ్మదీయులు ఈ సూఫీలను నీచంగా కూడా చూడకపోలేదు.

సూఫీ వేదాంతం ఒక రకంగా మన విశిష్టాద్వైతానికి దగ్గర సంబంధం కలిగివున్నది. అనగా ఆత్మ సంస్కారంచే భగవత్సాక్షాత్కారం పొందడం, చైతన్యదీ మతాన్ని గోపికా కృష్ణుల మధుర ప్రేమ రూపంలో బోధించారు. సామాన్య దృష్టికిది ఒక శృంగార రస వికారంగా తోస్తుంది. కాని గోపికలు కృష్ణు నారాధించిన పిధం వేరుగా వున్నది. కృష్ణుడు నిర్వికార నిర్గుణుడు బహిక వాదాతీతుడు అయిన పరమాత్మ. సగుణుడగు కృష్ణుడితో పరమాత్మను కనుగొని తదాత్మలైనే ఐక్యమై కృతార్థులైనారు గోపికలు. సూఫీ వేదాంతు లిక్కడి విన్న మార్గ మవలంబించారు. జిజ్ఞాసుడైన భక్తుడు ఊహా నుందరియైన తన ప్రేయసిలో భగవంతుని చూస్తాడు. సాధకుడు ఈ ప్రేయసినే మెట్టాది చివరకు తానే ప్రేయసిగా రూపొందుతాడు. (మన శాక్తేయ మతంలో కూడా శ్రీకేశగపదంక అపాదింత బడినదగిదా) అనగా తాను వేరు, తన ప్రేయసి వేరు అను భిన్న భావం పోయి "తానే పరమాత్మ — పరమాత్మయే తాను" అనే అద్వైత జ్ఞాన సిద్ధి పొందుతాడు. ఇదే ఆత్మ సాక్షాత్కారం ఇదే భారతీయ ఇస్లాం భావ సమైక్యం. ఇదే సూఫీ మధురాద్వైతం.

ఈ సాధకునకు ఆత్మ నిస్పృహ అవసరం. అనగా తనను తాను మరచిపోవడం. అనగా పరవశుడవడం. దీనికి సాధన అవసరం. ఇట్టి 'శిక్షణ' నిచ్చేవాడు 'గురువు'. దీనిని పొందడం అవసరం నేనింతదంవంటివి. ఆనవ ప్రవక్తయైన 'నుధుబాల'మే గురువు. ఆనవ సేవ వలన కలుగు విస్మృతియే ఆత్మ విస్మృతి. ఈ స్థితియందే ఆనందమయుడైన పరమాత్మలో సాధకుడు తాదాత్మ్యం పొందుతాడు మహనీయం, మహోత్కృష్టం అయిన ఈ సూఫీ వేదాంతాన్ని కావ్య రూపంలో, కథల రూపంలో ప్రవచించిన వారిలో 'ఖాజా పరీదుద్దీన్ అత్తార్' 'హాకీము షనాయీ', 'హాఫిజ్ షీరాజీ', 'ఉమర్ ఖయామ్', 'షేక్‌సాదీ','మౌలానారూమీ'లు ప్రఖ్యాతిగాంచినవారు.

భాగం వ్యాపించి ఉన్నది. ఈశ్వరుని యందు విశ్వాసం సోదర మానవ సేవ యందు దీక్ష, తప్పిదములయెడ క్షమ ముఖ్యంగా జనుల నాకర్షించాయి. జీవన్ జీవితం సుమం వంటిదని ఒక ప్రసిద్ధ ఆంగ్ల రచయిత పేర్కొన్నాడు, జీవన్ జీవితం, సూక్తులు ఈ మగువలను హృదయాలలో మేల్కొలిపి, జీవితాలను తీర్చిదిద్ది మహనీయులనుగాచేశాయి అట్టి ప్రభావం సోకిన వారిలో మహాత్మ గాంధి ఒకరు. ఆంగ్ల భాషలో బైబిల్ గొప్ప సాహిత్య గ్రంథంగా పరిగణింపబడుతున్నది. బైబిల్‌కు తెలుగు అనువాదాలున్నవి కాని, అవి తెలుగు భాషలో సిద్ధాంతులు అనువదింపకపోవడంలో భాషాపుష్టి రాలేదు.

ఈ 'జీవన్ చరిత్ర' వ్రాసినవారు శిష్ట వ్యావహారిక భాషను చాల శక్తివంతంగా వ్రాయగల నేర్పరులు. ఈ గ్రంథానికి సాహిత్య స్థాయి వచ్చింది. లోకోత్తర పురుషుని చరిత్ర నిరీతినివ్రాయుట ప్రశంసార్హం, ఎంతేని ప్రయోజనకరం.తక్కువగా ముద్రింపబడింది.

—కె. రా.

శ్రీ బులుసు-జీ-ప్రకాష్

★★ పుస్తక ప్రపంచం

గీతా మకరందము [రచయిత: శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు. ప్రకాశకులు: శ్రీ శుకబ్రహ్మాశ్రమము-శ్రీకాళహస్తి వెల రు. 10-00]

ఇది ఒక బృహద్గ్రంథం. ప్రతి శ్లోకానికి టీకా తాత్పర్యాలే కాకుండా శ్రీ స్వాములవారి వ్యాఖ్యకూడా చేర్చబడింది. గ్రంథారంభంలో గీతాదేవి ప్రార్థన, మహాభారతంనుంచి గీతా ప్రాశస్త్యం, స్కాంద పురాణంనుంచి గీతా ప్రభావం, వైష్ణవీయ తంత్రసారంనుంచి గీతామహిమ, గీత-ఉపనిషత్సారం, గీతమ జనించే విధానం, గీతవల్ల లౌకిక, పారమార్థిక ఫలితాలు-ఒక చిమిటి-గీతను గురించి సర్వ విషయాలు సాకల్యంగా 200 పుటల వరకు వివరించబడ్డాయి శ్రీ స్వాములవారి విపులమైన పుటోద్ఘాతంలో గీతా పఠనంలోని విశేషాలన్నీ వర్ణింపబడ్డాయి.

ఇటీవల భగవద్గీత జనసామాన్యంలో కూడా ఎక్కువ వ్యాప్తిలోనికి వచ్చింది. ఇందులకు ప్రధానంగా లోక్ మహాయులు దీనిని కర్మయోగంగా వ్యాఖ్యానించడం, గాంధి మహాత్ముడిది జీవిత విధానంగా అసాధారణ దీక్షతో ఆచరించడం - ఇంతకు ఎంద రెండలో ఈ గ్రంథాన్ని నేటి పరిస్థితులలో అవర్శంగా ఉటంకించి, అవతరణ యోగ్యంగా ప్రబోధించడం కారణంకావచ్చు. ఇందువల్ల ఎందరెందరో వారి వారి ఉపాలకు తగిన పరిచయాలతో గీతలను ప్రచురిస్తున్నారు

ఈ ప్రచురణ అత్యంతోపయుక్తమైనది ఇందులో విషయాలన్నీ సమగ్రంగా చేర్చబడడంచేత ఎవరి అవసరాన్నిబట్టి నమ్మకమునబట్టి వారు గ్రహింపవచ్చు. సాధనచేసేవారి వ్యాఖ్యాన మెప్పుడు ముఖ్యమైనదే.

* * *

శ్రీరామ చరిత్రము [రచయిత: మదుపు శేషారావు (ప్రథమ భాగం) ప్రచురణ: ఎం. శేషాచలం అండ్ కంపెనీ, మచిలీపట్టణం. వెల: రు. 1-50]

రచయిత తండ్రి కడ రామాయణం తడువుతుండంవల్ల కలిగిన భక్తి భావాన్ని పురస్కరించుకొని ఈ రామ కథ వ్రాయవలెనని పూనుకొన్నారు. ఇది పద్యములకు తెలిసే టట్టు వరళ భాషలో తేటగీతి, ఆటవెలది ఛందస్సులలో వ్రాయవలెనని సంకల్పించారు ఇందు కృతకృత్యులైనారని చెప్పవచ్చు. మన ప్రథమ భాగంలో రామ కథ సీతా వియోగం వరకు ఉన్నది. రచనా పద్ధతి ఉదాహరణ:

"కరికి సీత జాడ గానమి దుఃఖించి
రామ దిట్టు లనెను 'రాజ భోగ
వలను పీడ మనము మునివృత్తి నుంటిమి
యెవరి కెగ్గు చేసి యెరుగమింత

సతిని నెవ్వడైన వంహరించెనో లేక అపహరించినదొ అతిన జాపి ఎటుల బ్రదుకువాడ, ఎడబాటు నారర్వగ జూరు, నీసె సీత జాడ తెఱపు. విశట విలుచు సీత, యద్భుత కూర్చుండు. విశట నాటలాడు, విశట దిరుగు ముత్పటించు విశట ముని కన్నియలతోడ ఇవ్వళించు నిదట బువ్వలోడి"

* * *

వ్రాయబడినవి. "ఇద్దరు మిత్రులకథ", "చోరుని వెంబడించిన గృహస్థు", "ఖలీఫాలైలా సంవాదం" అనే ఉత్కృష్టమైన కథలు అద్వైత భావాలను ప్రతిపాదిస్తూ ఆర్ష వేదాంతమున కతి సన్నిహితులై వున్నవి. ఇట్టి ఉదాత్త భావాలుగల "మౌలానా రూమీ మస్నవీలు" సంస్కృతాన్గాదు అనేక నాగరిక భాషలలోకి తర్జుమా అయి అనేకుల మన్ననలు పొందాయి. విజ్ఞులెవరైనా ఈ ఆమూల్య గ్రంథాన్ని తెలుగులోని కనువదించి పారశీక సాహిత్యాన్ని ఆంధ్రులకు పరిచయం చేసి ఆ లోపం తీర్చడం సముచితం.

యంత్రశాల



విజయవాడ పాలి ప్రాజెక్టు ప్రాంతంలో నిర్మాణంలో వున్న ఆటోమొబైల్ వర్క్‌షాప్

గ్రామసీమలలో నవ చైతన్యం

-అధికార వికేంద్రీకరణ సాధించిన ఫలితాలు

[ఈ నెల 2 వ తేదీ గాంధీజీ జన్మదినోత్సవంతోపాటు సమాజాభివృద్ధి పథకం వార్షికోత్సవం కూడా. కడచిన పదకొండు సంవత్సరాలలో ఈ పథకం గ్రామసీమలలో సాధించిన ఫలితాలను ఈ క్రింది వ్యాసం సంగ్రహంగా సమీక్షిస్తున్నది — ఎడిటర్]

మన దేశంలో సమాజాభివృద్ధి కార్యక్రమం ప్రారంభమై 1963 అక్టోబరు రెండవ తేదీకి పదకొండు సంవత్సరాలు పూర్తి అవుతుంది.

అక్టోబరు రెండవ తేదీ అనేసరికి మనకు రెండు విశాల ప్రాముఖ్యం గోచరిస్తుంది. జాతి పిత గాంధీజీ జన్మదినం కావడం మొదటిది. అర్థికంగాను, సాంఘికంగాను శోషణకోట్పోయిన మన లక్షలాది గ్రామాలను పునర్నిర్మించడానికి జాతీయ వికాస కార్యక్రమాన్ని ఆనాడే ప్రవేశపెట్టడం రెండవది. ఒక విధంగా ఆ రోజు మనకు జాతీయ పర్వదినం.

స్వాతంత్ర్యం వచ్చిన అనతి కాలంలోనే పరిణామాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాము. ఇదేమంత స్వల్ప విషయం కాదు. హెచ్చు జనాభాకు తోడు పేదరికాన్ని పోయిన పేదరికాన్ని రూపుమాపాలంటే ఆర్థికంగాను, సాంకేతికంగాను వనరులు తగినంతగా వుండాలి. మన అవసరాల ప్రాధాన్యాన్ని బట్టి సమీకరించిన సాధన సంపత్తిని వినియోగించాలి. ఆనాడే ప్రజల జీవన ప్రమాణాలను సాధించాలన్న ఆకాంక్ష కల్గించడం కంటే మించిన ఫలితమేముంది? అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసి వాటి నిర్వహణలో ప్రజల సహాయ సహకారాలను చూరగొనడంకంటె కావలసిన దేముంది? మానవత్వపు విలువలను ప్రజలగుర్తించక భౌతిక విజయాల సాధన మనే మంత శాశ్వతం కాదు.

సమాజాభివృద్ధి పథకంలోని విస్తరణ కార్యక్రమాలు మరి కొంతకాలం అమలు జరిగితే ప్రజల దృక్పథంలో పరిపూర్ణమైన మార్పురాగలదన్న ఆశ కల్గింది. అయితే ఈ కార్యక్రమంలో పెక్కు మార్పులు తేవడ్డాయి. బల్వంతరాయ్ మెహతా కమిటీ నూతనవల వనుసరించి దేశంలో అధికార వికేంద్రీకరణ విధానం ప్రవేశపెట్టబడింది 1958 లో ప్రయోగాత్మకంగాను, 1959 లో చట్టబద్ధంగాను పంచాయతీ రాజ్యాన్ని ఆంధ్రప్రదేశ్ యితర రాష్ట్రాలకంటె ముందు ప్రవేశపెట్టింపి, ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు సరిపాలనా నిర్వహణలో పాల్గొన్న స్థానిక పరిస్థితుల కనుగుణంగా తమ భవిష్యత్తును దిద్దుకోడానికి దీనివల్ల అవకాశం కలిగింది.

అయితే, ఈనాడు సమాజవ్యవస్థలో మార్పు తెచ్చే కార్యక్రమాలకు అంత ప్రాధాన్య మిచ్చినట్టు కన్పించదు. పెనుకటి ఉత్సాహంకూడా నన్నగిల్లుతున్నది. సంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు తమ తమ ప్రాంతాలలో ఏవో కొన్ని సమస్యలు పరిష్కారానికే ప్రయత్నిస్తున్నవి గాని, ఆయా ప్రాంతాల ప్రజలలో సామాజిక చైతన్యాన్ని రేకెత్తించే ప్రయత్నం అంతగా చేయడం లేదు. ముఖ్యాధికారులలో నలి, గతంలోని తాలూకా బోర్డులలోవలె పౌరక పరికాలనే ఎక్కువ ప్రాధాన్య మీయడం వలన ప్రజలలో కార్యక్రమాలపట్ల ఆసక్తి తగ్గిపోయింది. ఉన్నవాటితోనే ప్రజలుకుదామన్న పరిస్థితికి దిగజారిపోయారు.

మళ్ళీ మందిరోజులు వచ్చాయి. మన దేశాన్ని మనమే పరిపాలించుకోగల అవకాశం లభించింది. గ్రామాలలోని పూర్వపు పొన్నత్యాన్ని తిరిగిఎందుకు సాధించకూడదు? ఈ ప్రత్న ప్రజాశిక నిర్దేశల మనుసులోనూ మెదిలింది. మంచిపని చేయడానికి ఆలస్యం మాత్రం ఎందుకు? ప్రజాశికలతోపాటు ఈ కార్యక్రమం కూడా దేశంలో చేపట్టబడింది. మన మొదటి ప్రణాళిక 1951 లో ప్రారంభమైనది. జాతీయ విస్తరణ సేవాకార్యక్రమం 1952 లో ప్రారంభింపబడింది. గాంధీజీ ఆశయం. ఆశయాలకు దానికి తయారే. ఇంతకు మించిన సామ్యవాదం, సోదరత్వం మరెక్కడుంది?

కాని పరిస్థితులు క్రమంగా తారుమారయ్యాయి. పరాయి సాలన ఫలితంగా ప్రజలలో ఐకమత్యం సన్నగిల్లింది. పహజీవనం, సహకార జీవనాల విలువ తగ్గింది. సాముదాయక కృషిలో గల ఆనందాన్ని ప్రజలు మరచిపోయారు. ఫలితంగా దారిద్ర్యం, అజ్ఞానం, అనారోగ్యాలకు గ్రామస్థులు తున్నారు. ఇలాగే కొనసాగితే సమాజాభివృద్ధి కార్యక్రమపు ముఖ్య లక్ష్యమే దెబ్బతింటుంది. భౌతిక విజయాల తోసాటు

[మిగతా 5 వ పేజీలో]

వర్గీకృత ప్రకటనలు

కావలెను

అంధ్ర యూనివర్సిటీ

వాల్తేరులోని యూనివర్సిటీ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో నాలుగు తాత్కాలిక జూనియర్ లెక్చరర్స్ ఉద్యోగాలకు నిర్దిష్ట పత్రాలలో 21-10-63 తేదీనగాని, అంతకు ముందుగా గాని చేరవలసు దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతం స్కేల్ రు. 300-25-500-30-800/-

అర్హతలు:

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో ప్రథమ శ్రేణి డిగ్రీ.

అనుభవం కల అభ్యర్థులకు ప్రాముఖ్యం ఇవ్వబడును.

అభ్యర్థులు అవసరమయితే తమ స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరు కావడానికి సంసిద్ధులై వుండాలి.

దరఖాస్తు పత్రం, ఇతర వివరాలకు 'రిజిస్ట్రార్, ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు', వారికి దరఖాస్తు చేసుకుని

కె. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రార్.

కావలెను

అంధ్ర యూనివర్సిటీ

వాల్తేరు యూనివర్సిటీ కాలేజిలో టూరల్ డెవలెప్‌మెంట్ మరియు కోపరేషన్ కాలేజ్ లో. 800-50-1250 గ్రేడులో ఒక ప్రొఫెసర్ ఉద్యోగానికి 21-10-63 తేదీన లేదా అంతకు ముందుగా గాని అందునట్లు నిర్దిష్ట పత్రాలతో దరఖాస్తులు కోరబడుతున్నవి. దరఖాస్తు పత్రంలో పూర్తి విద్యార్హతలు, బోధన నిర్వహణ సామర్థ్యం రంగంలో పరిశోధన కృషి, మరియు సహకార రంగం పరిజ్ఞానంతో ప్రొఫెసర్ అనుభవం వివరాలు పేర్కొనవలెను.

అర్హతలు:

1. ఏ భారతీయ యూనివర్సిటీనైనా ఆర్థిక శాస్త్రంలో మొదటి తరగతి లేదా ఉన్నత శ్రేణి, ద్వితీయ తరగతి మాస్టర్స్ డిగ్రీ లేదా దానికి సమానమయిన ఒక విదేశ యూనివర్సిటి అర్హతలు.

2. డాక్టరేట్ పరిశోధన డిగ్రీ లేదా, సహకార రంగంలో ఉన్నత ప్రమాణిక గ్రంథ ప్రచురణ.

3. పోస్ట్ గ్రాడ్యుయేట్ బోధనతులకు బోధించడంలో పదేండ్ల అనుభవం మరియు సహకారంలో పరిశోధన నిర్వహణ మరియు సారధ్యానుభవం.

తగినటువంటి దరఖాస్తులు లేనిచో, ప్రొఫెసర్ స్థానంలో ఒక రీడర్‌ను నియమించే హక్కు లేదా ఖాళీ పూరించకుండా వుండే హక్కు సిండికేట్ రిజర్వు చేసుకున్నది.

దరఖాస్తు పత్రం, ఇతర వివరాలకు 'రిజిస్ట్రార్, ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు', వారికి దరఖాస్తు చేయుట.

కె. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రార్.

శ్రీ ఎ.ఎ.సుందరరావు

శ్రీ ఏడియాల చంద్రశేఖరరావు

దేశంలో విద్యుచ్ఛక్తి కొరత నివారణ

ఉత్పత్తి విషయంలో నిర్దుష్టమైన విధానం అవలంబించాలని శ్రీ కె.ఎల్. రావు సూచన

మద్రాసు, అక్టోబర్ 2—

నానాటికి పెరుగుతున్న విద్యుచ్ఛక్తి అవసరాలను తీర్చే నిమిత్తం "నిర్దుష్టమైన విధానాన్ని" రూపొందించవలసి వున్నదని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న ఇక్కడ చెప్పారు.

భారతీయ ఇంజనీర్ల సంస్థ మద్రాసు శాఖ సమావేశంలో డాక్టర్ రావు ప్రసంగిస్తూ, విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో సాధ్యమైనంత పొదుపుగా వ్యవహరించాలని అన్నాడు.

విద్యుచ్ఛక్తి విషయంలో ఇండియాకు వున్న 67.5 లక్షల కిలోవాట్ల స్థాపితశక్తి శీఘ్రంగా పెంపొందింపజేసి కొనడానికి తీవ్రకృషి అవసరమని ఆయన చెప్పాడు.

తృతీయ ప్రణాళిక అంతానికి ఉత్పత్తి స్థాపితశక్తిని 115 లక్షల కిలోవాట్లకు హెచ్చించాలని ప్రభుత్వం నిర్దేశించినదని, నాలుగవ ప్రణాళికాంతానికి దీనిని రెట్టింపు చేయాలని కూడా సంకల్పించారని ఆయన తెలియజేశారు.

ఇంజనీర్ల కృషిపైనే ఈ లక్ష్యాల సాధన ఆధారపడి వున్నదని ఇంజనీరింగు శాఖలో వివిధ భాగాల మధ్య హెచ్చు సమన్వయం వుండాలని ఆయన అన్నాడు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాల సమూహాలను విదేశాలలో రూపొందించడం తన కెంతో మాత్రం యిష్టంలేదని, వాటిని దేశంలో రూపొందించే విషయమై కేంద్ర జలవిద్యుత్ సంస్థ తగుచర్యలను తీసికొంటున్నదని ఆయన చెప్పారు.

ఢిల్లీలో విద్యుచ్ఛక్తి ప్రసారానికి తరచుగా ఆటంకాలు కలుగుతున్న విషయాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, దానిని సాధ్యమైనంత త్వరలో నివారించడానికి తాను నిశ్చయించానని ఆయన తెలిపారు.

తిరుమల కొండలపైకి 'రోప్‌వే' నిర్మాణం ప్రతిపాదన

తిరుపతి, అక్టోబర్ 2— తిరుమల కొండలపై విద్యుచ్ఛక్తి సహాయంతో నడిచే రోప్‌వే నిర్మాణం ప్రతిపాదన గురించి తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ చెలికాని అన్నారావు కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుకు నిన్న వివరించారు.

కేంద్ర జలవిద్యుత్ కమిషన్ సభ్యుడు శ్రీ ఎ. ఆర్. వెంకట్రామన్, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సంస్థ అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు ప్రభృతులు కేంద్ర మంత్రి వెంట వున్నారు

రోప్‌వే నిర్మాణానికి రెండు ప్రతిపాదనలు వున్నాయి. మొదటి ప్రతిపాదనకిత్యా యూనివర్సిటీఅవరణగుండా రోప్‌వేమునిర్మించవలసి వుంటుంది. దానికి 60 లక్షల రూపాయల వ్యయం అవుతుంది. రెండవ ప్రతిపాదన ప్రకారం చంద్రగిరి రోడ్డువైపునుంచి నిర్మిస్తే 30 లక్షలు రూపాయలు ఖర్చు అవుతుంది

ఈ రోప్‌వే నిర్మాణం జరిగినట్లయితే 30 నిమిషాలలోనే కొన్ని వేలమంది యాత్రికులను క్రిందినుంచి కొండపైకి తీసికొని వెళ్ళవచ్చునని శ్రీ అన్నారావు తెలియజేశారు.

మామూలు రోజులలో తిరుమల వెళ్ళే యాత్రికుల సంఖ్య 15 వేల నుంచి 30 వేల వరకు వుంటుందని తెలుస్తున్నది.

"బలప్రయోగానికి చైనా స్వస్తిచెప్పాలి"

దాని పురోభివృద్ధికి అది అవసరమని లార్డ్ హోం వివరణ

న్యూయార్క్, అక్టోబర్ 1 — చైనా ప్రపంచంలో మనలనుకొన్నా, ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వాన్ని పొందాలనుకొన్నా తన జాతీయ కార్యక్రమంలో "బల ప్రయోగం" అనే అంశాన్ని తొలగించుకొనక తప్పదని బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోం నే డిక్కడ చెప్పారు.

సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో లార్డ్ హోం మాట్లాడుతూ నిరాయుధీకరణ సంఘంలోని 18 సభ్య రాజ్యాల శీఘ్రాగ్ర సమావేశాన్ని ఏర్పాటు చేసే విషయంలో రష్యాతో సంప్రతింపులు జరపడానికి బ్రిటన్ తోడ్పడ గలదని హామీ యిచ్చారు.

ఇటువంటి సమావేశాన్ని ఏర్పాటు చేయడంవల్ల కొంత వుపయోగం ఉండగలదని తాను భావిస్తున్నానని, అయితే ముందు తక్కువ స్థాయిలో విస్తృత పరిశీలన జరగవలసి వుందని ఆయన అన్నారు

ప్రాక్-పశ్చిమ సమస్యలను పరిష్కరించడంలో ప్రధాని కృశ్చెవ్ అనుసరిస్తున్న వైఖరిని ఆయన ప్రశంసించారు.

వచ్చే ఏడాది ప్రత్యక్షయుద్ధం అంతాన్ని జనరల్ అసెంబ్లీ సమావేశం చూడగలదని తాను ఆశిస్తున్నానని ఆయన చెప్పారు.

సోషియెట్ యూనియన్, పశ్చిమ రాజ్యాల సహకారంలో కొత్త అధ్యాయం ప్రారంభం కాగల సూచనలున్నవని ఆయన అన్నారు.

ఇండియాపట్ల పాకిస్తాన్ వైఖరి

"వాషింగ్టన్ పోస్టు" పత్రిక విమర్శ

వాషింగ్టన్, అక్టోబర్ 1—భారత-చైనా సరిహద్దు వివాదంలో ఇండియా పట్ల పాకిస్తాన్ అనుసరిస్తున్న వైఖరిని "వాషింగ్టన్ పోస్టు"పత్రిక నిన్న తీవ్రంగా విమర్శించింది.

ఆ పత్రిక తన సంపాదకీయంలో ఇలా పేర్కొన్నది:

"దురాక్రమణపరులైన భారతీయులు గత ఏడాదిలో చైనాపై కాల్పులు జరిపారు. ముఖామలి సంధానలను ఇండియా అంగీకరించిన పక్షంలో మొత్తం సరిహద్దు వివాదం సులభంగా పరిష్కారం కాగలదు ఈ మాటలు పెకింగ్ రేడియో అన్నదను కొంటున్నారా?

కాదు. బీరూట్ విమానాశ్రయంలో ఒక ఇంటర్వ్యూలో పాకిస్తాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ అఫ్జల్ అన్నారు.

ఇక్కడ పాకిస్తాన్ దౌత్య కార్యాలయం వారు అదేమి విధానమని పేర్కొన్నారు.

పాకిస్తాన్ పార్లమెంట్ స్పీకర్ చేసిన ప్రకటన, ఆ ప్రభుత్వ విధానాలు దాని దృక్పథదృష్టితో కూడినవని ఆ పత్రిక విమర్శించింది.

తిరుగుబాటు నాయకుడు అబ్దుల్లాఅఫీఎన్ అతని కటుంబాన్ని సీబెల్స్ దవుంటు ఐరిలీ చేయాలని నిర్ణయించినందుకు బ్రిటిష్ ప్రభుత్వానికి మాల్దీవియన్ ప్రభుత్వం విరామ తెలియజేసింది.



విజయవాడలో సమాచారకేంద్రానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవంచేసినప్పటి చిత్రం

శ్రీ బి. డి. పాండే

బంగారం కంట్రోల్ అడ్మినిస్ట్రేటర్‌గా నియామకం

న్యూఢిల్లీ, అక్టోబర్ 1— కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖలోని బంగారం కంట్రోలు అడ్మినిస్ట్రేటర్ పదవిని శ్రీ బి. డి. పాండే నేడు స్వీకరించారు.

రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ బి. ఎన్ బెనర్జి గతపదిరోజులుగా ఈ పదవిని తాత్కాలికంగా నిర్వహించారు.

ప్రధాని నెహ్రూతో జనరల్ కాంగ్లీ చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 1— లావోస్ తటస్థ సేనల ప్రధానాధికారి జనరల్ కాంగ్లీ నే డిక్కడ ప్రధాని నెహ్రూను కలుసుకొని 15 నిమిషాలసేపు చర్చలు జరిపారు.

జనరల్ కాంగ్లీ రేపు రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను కలుసుకనవచ్చును.

కీన్యా కనీస ఒక ఏడాదిపాటు బ్రిటిష్ డొమినియన్‌గానే వుండగలదని సెప్టెంబరు 30 వ తేదీన "తూర్పు ఆఫ్రికన్ స్టాండర్డ్" పత్రిక వ్రాసింది.

నాగార్జునసాగర్

నిర్వహణ బాధ్యత కేంద్రం వహిస్తే సంతోషిస్తామని నీలం సంజీవరెడ్డి వివరణ

పారిశ్రామికంగా రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు కలదని విజయవాడ పత్రికా గోష్ఠిలో ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, అక్టోబర్ 1—

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను కేంద్రం స్వీకరించడమే జరిగిన పక్షంలో అంతకంటె మనకు హర్షదాయకమైనది, శుభప్రదమైనది లేదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నే డిక్కడ అన్నారు.

నే డిక్కడ ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పత్రికలవారితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ పై విధంగా పేర్కొన్నారు.

నాగార్జున సాగర్‌పై మనం ఏటా పది కోట్ల రూపాయలు వ్యయపరచడం జరుగుతున్నదని, సాలీనా 20 కోట్ల రూపాయలు వ్యయపరచి, నిర్మాణ కార్యక్రమాన్ని మరింత త్వరితగతిని కొనసాగించడానికి అవసరమయిన సాధనసంపత్తి యంత్రాంగం వున్నదని ఆయన అన్నారు.

శ్రీశైలం, పోచంపాడు, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను చేపట్టడం మూలంగా ఇతరక్షేత్రాలలో అభివృద్ధిని త్వరితగతిని సాధించడానికి అవసరమయిన నిధులలభించడంలేదని నాగార్జున సాగర్ నిర్వహణను కేంద్రం గైకొన్న పక్షంలో ఇతర రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడానికి అవకాశం లభించగలదని ఆయన పేర్కొన్నారు.

పెద్ద పెద్ద నీటిపారుదల జల విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టడం మూలంగా, వచ్చే పది సంవత్సరాలలోపు భారీ నీటిపారుదల పథకాలను తల పెట్టే అవకాశం లేదని ఆయన అన్నారు.

అయితే చిన్ననీటి పారుదల పథకాలను మాత్రం కొంత మేరకు మనం నిర్వహించవచ్చునని ఆయన హామీనిచ్చారు.

పోచంపాడు ప్రాజెక్టు ప్రారంభించిన మూడు నాలుగు సంవత్సరాలలోనే కరీంనగర్ జిల్లాలో దాదాపు నాలుగు లక్షల ఎకరాలకు నీటిపారుదల సదుపాయం కలుగవచ్చునని. ఇంకో రెండు సంవత్సరాలలో నాగార్జునసాగర్ క్రింద కూడా నీటిని సాగుదలకు కొంత మేరకు వినియోగించుకొనవచ్చునని ఆయన వివరించారు.

శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం నత్త చురుకుగా కొనసాగుతున్నదని, కృష్ణ మళ్ళింపు కార్యక్రమాన్ని చేపట్టారని ఆయన వివరించారు.

మద్రాసు రాష్ట్రానికి ఈ విధమైన నీటి పారుదల ప్రాజెక్టులు లేవని కాగా, వారు పరిశ్రమల అభివృద్ధినట్లు శ్రద్ధ వహించడానికి అవకాశం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. దాదాపు నూటికి 75 వంతుల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా సదుపాయాన్ని కలుగజేయగలిగారని. నూటికి మారు గ్రామాలకు విద్యుద్దీకరణకు వారు పథకాన్ని కూడా సిద్ధం చేసుకున్నారని. అయితే దానిని అమలు పరచడానికి ప్రణాళిక వంపు అంగీకరించలేదని. దేశంలో ఇతర రాష్ట్రాలలో మాటికి 25 వంతుల గ్రామాలకు విద్యుచ్ఛక్తిసరఫరా చేయని రాష్ట్రాలు వుండడం దృష్ట్యా అవసరమైతే అంతకంటె మరింతగా పెరగగలదని భావించి ప్రణాళిక సంఘం ఆ విధంగా సలహానిచ్చిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

కొత్తగూడెం థర్మల్ కేంద్రం

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిగురించి ఆయన ప్రస్తావించి కొత్తగూడెం థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రంలో విద్యుత్ ఉత్పాదనకు అపార అవకాశాలు వున్నవని, మొత్తం పదిలక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఈ కేంద్రంలో ఉత్పత్తి చేయాలని ప్రణాళికలను రూపొందించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు,

ఇప్పటికప్పుడే 60 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని చేయగల టర్బైన్స్‌కు ఆర్డరు యివ్వడం జరిగిందని, మరొక వంద మెగావాట్లను ఉత్పత్తి చేయగల నాలుగింటిని కొనుగోలు చేయడానికి ప్రణాళిక సంఘం ఆమోదించిందని ఆయన ఈ సందర్భంలో తెలిపారు.

విద్యుచ్ఛక్తి విషయంలో తెలంగాణా ఎంతో వెనుకబడి వున్నదని ఆయన పేర్కొన్నారు.

మనకున్న ప్రకృతి వనరుల దృష్ట్యా రాష్ట్ర పారిశ్రామికీకరణకు ఉజ్వల భవిష్యత్తు వున్నదని ఈనాడు కాకపోతే రేపు సమగ్ర పారిశ్రామికీకరణ జరగడం సంభవమని ఆయన అన్నారు,

ఇప్పటికే రాష్ట్రంలో రామగుండ్రపురం భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ, సింధరీలో ఎరువుల ఫ్యాక్టరీ, నిర్మాణం జరుగుతున్నదని అన్నారు.

రామగుండ్రపురం భారీ విద్యుత్ సామగ్రి ఫ్యాక్టరీలో 120 మెగా వాట్ల టర్బైన్స్ ఉత్పత్తిని సంకల్పించారని. ఈ పరిమాణంలో యంత్ర పరికరాలను ప్రపంచంలో రష్యా, ఇంగ్లాండు రెండు దేశాలు మినహా తయారు చేయగల శక్తి స్థోమతలు లేవని ఆయన వివరించారు.

హైదరాబాద్ వద్ద మిగ్ విమానాల ఫ్యాక్టరీ కవసరమయిన ఎలెక్ట్రానిక్ పరికరాల ఫ్యాక్టరీని నిర్మించడానికి కేంద్రం సమంగా వున్నదని. అలాగే హిందుస్తాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీవారుకూడ హైదరాబాద్ వద్ద మరొక ఫ్యాక్టరీని నెలకొల్పడానికి నిర్ణయించారని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి తక్కువ పునాదులు మేర్పడుతున్నవని. అందుకు అనుగుణమైన వాతావరణం కూడా వున్నదని ఆయన వివరించారు.

ఈ సందర్భంలో ఆయన పంజాబ్ రాష్ట్రం గురించి ప్రస్తావించి, ఆ రాష్ట్రంలో భారీ పరిశ్రమలు లేవని, నాలుగు అయిదు కోట్ల రూపాయల పెట్టుబడి గల ప్యాక్టరీలు లేవని. మధ్యరకం పరిశ్రమలు వున్నవని అక్కడ పరిశ్రమ స్థాపనవల్ల అనుక్షణ ప్రదర్శిస్తారని. అయితే మన రాష్ట్రంలో ధనికులైన వారు వున్నా, వారు పరిశ్రమల స్థాపన పట్ల అంత శ్రద్ధను చూపడంలేదని ఆయన అన్నారు.

విశాఖపట్నం వద్ద భారీ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి దర్యాప్తు జరుగుతున్నదని ఆయన తెలిపారు.

విద్యారంగం అభివృద్ధి

విద్యుచ్ఛక్తి తలవరి వినియోగంలో వెనుకబడి వుండంతో పాటు, విద్యారంగంలో కూడా వెనుకబడి వున్నామని, ఇంజనీరింగ్, వైద్య కళాశాల, సాంకేతిక విద్యాలయాలు స్థాపనలో గణనీయమైన పురోభివృద్ధిని సాధించినా, హైస్కూల్, మాధ్యమిక పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల విషయంలో వెనుకబడి వున్నామని, ఆయన అన్నాడు.

తెలంగాణా ప్రాంతంలో ఇంతకుపూర్వం అయిదు ప్రాథమిక పాఠశాలలువున్నచోట్లలో కూడా వున్నవని, ఇటీవల ఈ విషయంలో ఎంతో పురోభివృద్ధిని సాధించామని. ఇంకా చేయవలసినది ఎంతో వున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

మనం మన ఆదాయాన్ని చాలా ప్రాజెక్టులపై వ్యయపరచడం మూలంగా ఇతర రంగాలలో గణనీయమైన అభివృద్ధిని సాధించలేక పోతున్నామని అన్నారు.

రాష్ట్రంలో రహదారుల పరిస్థితికూడ సంతృప్తికరంగా లేదని ఆయన చెప్పారు మన రాష్ట్రం విశాలమైనది కావడంతో రహదారుల నిర్వహణకు అవసరమయినంత మొత్తం సమకూర్చలేక పోతున్నామని అన్నారు.

రహదారులతోపాటు నదులపై వంతెనల నిర్మాణభారం మనపై పడిందని ఆయన పేర్కొన్నారు.

సమాచార కేంద్రానికి ప్రారంభోత్సవం

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేటి సాయంత్రం ఇక్కడ రేడియో ఇంజనీర్ కార్యాలయంలో జిల్లా సమాచార కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ, ప్రజలలో నేడు చైతన్యం కానవస్తున్నదని ప్రభుత్వం చేస్తున్నదేమిటి, చేయలేక పోతున్నదేమిటి, ముఖ్యమైన విషయాలు విమర్శనాత్మక దృష్టితో పరిశీలించగలుగుతున్నారని అన్నారు.

ఈ విధంగా ప్రజలు మెలకువలో వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థ సుస్థిరతకు భద్రతకు అవసరమని ఆయన అన్నారు.

ప్రజలకు యదార్థ సమాచారాన్ని అందజేసినప్పుడు వారు ఎంతో ప్రశంసిస్తున్నారని ప్రజలే న్యాయ నిర్ణేతలదని ఆయన పేర్కొన్నారు.

కృష్ణా, గోదావరి, గుంటూరు జిల్లాలపైన ఆంధ్రప్రదేశ్ ప్రజల అభిప్రాయం ఆధారపడి వుంటుందని ఆయన అన్నారు.

సమాచారాన్ని అందజేయడంలో పత్రికల పాత్రను గురించి ఆయన ప్రస్తావించి ప్రజాభిప్రాయాల్ని తీర్చిదిద్దగల శక్తి పత్రికలకు వున్నదని. అయితే ప్రజలకు యదార్థ విషయాలను తెలియజేయాలని, నిర్మాణాత్మక విమర్శ అందజేయాలని ఆయన సూచించారు.

రాష్ట్ర సమాచార కేంద్రం వారి కృషి వల్ల ముఖ్యమంత్రి సంతృప్తిని వ్యక్తపరచారు.

పత్రికలకు ఆయన విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వం చేస్తున్న మంచిని హర్షించండని, పొరపాట్లను ఎత్తి చూపండని అన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమం రోజులలో పత్రికలు ఎంతో ఉత్సాహాన్ని కలుగ చేసేవని ఆయన అన్నారు.

ప్రజాసంబంధాల, సమాచారశాఖాధైర్యక్టర్ శ్రీ నరేంద్ర లూథర్ మాట్లాడుతూ, గ్రామాలకు ఉచితంగా రేడియోలను సరఫరా చేయగలమని ఒక ఆస్ట్రేలియన్ సంస్థ ముందుకు వచ్చినదని, ఈ సందర్భంలో తొలికోటాగా 50 రేడియోలను సంపమన్నారని చెప్పడం జరిగింది.

హైదరాబాద్‌లో లాగా ఇక్కడ సమాచార కేంద్రాన్ని నెలకొల్పడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించినదని ఆయన వివరించారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ కేంద్రాన్ని విజయవాడలో స్థాపించడానికి కేంద్రం అంగీకరించినదని ఆయన వివరించారు.

రాష్ట్ర సమాచార శాఖామంత్రి శ్రీ పి వి నరసింహారావు ప్రసంగిస్తూ, ఆస్ట్రేలియా సంస్థ నుంచి రేడియోలు విరాళంగా లభించిన పక్షంలో రాష్ట్రంలో ప్రతి గ్రామానికి రేడియోను ఇవ్వడం సాధ్యపడగలదని. వీటి బిగుమతిపై సుంకాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం మినహాయించడం సముచితంగా వుండగలదని ఆయన అన్నారు.

"ఆంధ్రప్రదేశ్" పత్రికలో కొత్త శీర్షికలను ప్రారంభిస్తున్నట్టు మంత్రి వివరించారు

శ్రీ సోమ్మల కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

బొంబాయిలో వన్య మృగ రక్షణ వారోత్సవాలు

బొంబాయి, అక్టోబర్ 2—అఖిల భారత వన్య మృగరక్షణ వారోత్సవాల సందర్భంలో విక్టోరియా జంతు ప్రదర్శనశాలలోని జంతువులకు నేడు ప్రత్యేకమైన ఆహారం పెట్టారు

అరవై ఏళ్ళ ఏనుగు డిడిటి. కలిసిన నీళ్ళలో స్నానం చేయించారు. ఈ జంతువులను చూడడానికి రెండు వేల మంది పాఠశాల విద్యార్థులు జట్టులు, జట్టులుగా వచ్చారు ఈ సందర్భంలో ఏనుగు, ఒంటెలపై ఉచితంగా స్వారీ చేయడానికి పిల్లలకు సౌకర్యాలు కల్పించారు. వన్య మృగ రక్షణపై ఈ జంతు ప్రదర్శనశాలలో పెక్కు ఉపన్యాసాలను ఏర్పాటు చేశారు.

వన్య మృగ రక్షణ వారోత్సవం ముగింపు సందర్భంలో ఈ నెల ఏడవ తేదీన తంతి, తపాలా శాఖవారు ప్రత్యేకమైన తపాలా బిళ్ళలను విడుదల చేస్తారు.

ఈ సందర్భంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎస్. కన్నమ్మవార్ ఒక సందేశం పంపుతూ వన్య మృగ రక్షణకు ప్రజ అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

విజయవాడలో చేతివస్తువుల వారోత్సవం

విజయవాడ, అక్టోబర్ 2 — ఇక్కడ కాంగ్రెసు ఆఫీస్ రోడ్‌లోని ప్రభుత్వం సెంట్రల్ సేల్స్ ఎంపోరియంలో నిన్నటినుంచి తొమ్మిదవ తేదీవరకు అఖిలభారత చేతివస్తువుల వారోత్సవం జరుగుతుంది. ప్రదర్శన సమయంలో చేతివస్తువులు కొనుగోలు చేసేవారికి పది నయాపైసల రిబేటు అనుమతించ బడును.

ఇతర దేశాలలో భారతీయుల ప్రభావం

మత, సాహిత్య, సాంస్కృతిక రంగాలలో అనాదిగా కలదని శ్రీ రాధాకృష్ణన్ వివరణ

బొంబాయి, అక్టోబర్ 2—

భారతీయులు అనాదిగా విదేశాలకు వెళ్ళడం తటస్థించినదని ఆయా దేశాలలో మత, సాంస్కృతిక, సాహిత్య, కళా రంగాలలో వీరి ప్రభావం ద్యోతకమైనదే తప్ప ఇతరుల భూభాగాలను ఆక్రమించి అధికారాన్ని చలాయించాలన్న కాంక్ష ఎన్నడూ లేదని రాష్ట్రపతి రాధాకృష్ణన్ తెలియజేశారు.

ఈ దురాక్రమణకాంక్ష ఈనాటికీ మనకు లేదని రాష్ట్రపతి ఉద్ఘాటించారు.

విదేశాలలో నివసిస్తున్న భారతీయులకు బొంబాయిలో గృహవసతి కల్పించడానికి, వారి సమస్యలను పరిశీలించడానికి 30 లక్షల వ్యయంతో బృహత్ భారతీయ సమాజ్ నిర్మించిన సాంస్కృతిక కేంద్రానికి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో మాట్లాడుతూ పైవిధంగా చెప్పారు.

శ్రీ రాధాకృష్ణన్ ఈ సందర్భంలో ఇంకా ఇలా వివరించారు:

"విదేశాలకు వలస వెళ్ళిన భారతీయులు నిర్వహించే సత్కార్యాలతోపాటు దుష్కార్యాలనుకూడా తెలుసుకొనడం అవసరం. విదేశాలలో స్థిర నివాస మేర్పరచుకున్న భారతీయులు తాము నివసిస్తున్న దేశాన్ని వ్యక్తిగతంగా భావించి దాని అభివృద్ధికై కృషి చేయాలి.

భారతీయ సంస్కృతిలో మూడు ముఖ్య లక్షణాలు

"ఒక వ్యక్తిలో భారతీయతకు చెందిన కొన్ని ప్రత్యేక లక్షణాలు వున్నప్పుడే ఆ వ్యక్తిని భారతీయుడనాలి. భారతీయ సంస్కృతిలో మూడు ముఖ్య లక్షణాలను గమనించాలి. ఇవి "అభయ" (ధైర్యత) "అసంగ్య" (సహనం). "అహింస" అనేవి

"ఇక్కడగాని, విదేశాలలోగాని స్థిర నివాస మేర్పరచుకున్నవారు తాము భారతీయులమని చెప్పకొనడానికి భౌగోళిక వాస్తవాలుగాక, చారిత్రకమైన పత్యాలు తెలుపవలసి వుంటుంది. అసలు సమస్యేదు. భారతీయులమని చెప్పుకొనేవారు ఏ ఆదర్శాలను అనుసరిస్తున్నారన్నదే ఈ సమస్య.

"భారతీయత విలక్షణమైనది. భారతదేశం ఆధ్యాత్మిక విలువలకంటె లౌకిక సంపదలకు ఎన్నడు అధికతర ప్రాధాన్య మివ్వలేదు.

"విశ్వశ్రేయో భావానికి, భావ సమ్మేళనానికి భారతదేశం అనాదిగా నిలబడింది. భారతీయులు ఎక్కడ వున్నప్పటికి పై ఆదర్శాలకు అనుగుణంగా నడచుకొనాలి. తాత్కాలికం సమధైక ప్రపంచం స్థాపనకు తోడ్పడుతుంది.

"ప్రపంచం నేడు ఈ ఏకైక గృహం" వైపునకే వయసిస్తున్నది. శాస్త్ర విజ్ఞానం సాంకేతికశాస్త్ర రవాణా, కమ్యూనికేషన్‌ల రంగాల అభివృద్ధి ప్రపంచప్రజలు చేరువుకు రాగలగడానికి తోడ్పడినవి వైజ్ఞానిక రంగంలో కూడా ఇదే ద్యోతక మవుతున్నది. ఉదాహరణకు ఒకే తలస చిత్రం ప్రపంచమంతటా ప్రదర్శించబడడం.

"రాజకీయంగా ప్రజాస్వామ్యం, వియత్నాం విధానాలు ఆమలులో వున్నవని గమనిస్తున్నాం. ఆర్థికంగా అనేక సంక్షోభాలు నెలకొని వున్నాయి. శాంతితో మానవుడు భయ వాతావరణంనుంచి విముక్తం కాగల పరిస్థితి మాత్రం లేదు

"నేడు వినాశ హేతువులైన అణ్వస్త్రాలు అభివృద్ధి చెందడంవల్ల. ప్రపంచం నైతికంగా వెనుకబడి వున్నదని చెప్పక తప్పదు. ప్రజలు ఇప్పటికి భయంలోనే జీవిస్తున్నారు.

"నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి గాంధీజీ, రామకృష్ణ పరమహంసవంటి మహనీయుల ఆదర్శాలను పరిగణనలోకి తీసుకొనాలి.

"భారతీయ సంస్కృతిలోని ఈ ఆదర్శాలు ఉపనిషత్తుల శాంతంనుంచి నేటివరకు అనూచానంగా వస్తున్నవి. వీటినే మహాత్ములు, రామకృష్ణ పరమహంస వంటివారు ప్రపంచానికి ప్రబోధించారు. త్యాగ విరతి, స్నేహాంచ భారతీయుల ముఖ్య లక్షణం. ఈ లక్షణాలను కలిగివున్నప్పుడే భారతీయులో వాస్తవమైన భారతీయత గోచరిస్తుంది."

ఈ సమావేశానికి మాజీ ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ కూడా హాజరైనారు.

భారతీయ సమాజ్ అధ్యక్షుడు శ్రీ ఎన్. కె. పాటిల్ మాట్లాడుతూ ఈసంస్థ 1950 లో స్థాపించబడినదని, విదేశాలలో నివసిస్తున్న 50 లక్షల మంది భారతీయులకు అవసరమైన సమాచారాన్ని అందజేయడానికి, వారు మన దేశం వచ్చినప్పుడు తగు సౌకర్యాలు కలుగజేయడానికి ఈ సంస్థ కృషి చేస్తున్నదని చెప్పారు.

ఎన్. సి. సి. రజతోత్సవం

ఎన్. సి. సి. రజతోత్సవం సందర్భంలో నిన్న ఉదయం ఇక్కడి "గేట్ వే ఆఫ్ ఇండియా" వద్ద రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఎన్. సి. సి. దళాలు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు.

అంతకుముందు జరిగిన కవాతులో ఎన్. సి. సి. దళానికి చెందిన 400 మంది బాలురు, 45 మంది బాలికలు పాల్గొన్నారు.

పంజాబ్ అసెంబ్లీలో వాయిదా తీర్మానం

స్పీకర్‌చే నిరాకరణ

చండీఘర్, అక్టోబర్ 2—పంజాబ్ కోర్టు తీర్పుపై పంజాబ్ రాష్ట్ర హోం మంత్రి మొన్న విధాన సభలో చేసిన ప్రసంగంలోని భాగాలను రికార్డులనుంచి తొలగించాలని స్పీకర్ యివ్వని రూలింగ్ దృష్ట్యా ఉత్పన్నమయిన పరిస్థితిని చర్చించాలని ప్రతిపక్ష సభ్యులు నిన్న ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానం వక్రమంగా లేదని స్పీకర్ త్రోసిపుచ్చారు.

ఈ వాయిదా తీర్మానాన్ని అకాలీ పార్టీ సభ్యుడు శ్రీ అజిత్‌కుమార్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ, స్పీకర్ రూలింగ్ నిరసన ముఖ్యమంత్రి శ్రీ కైరాన్, హోమ్ మంత్రి శ్రీ మోహన్‌లాల్ విధానసభలో కూర్చునే హక్కు లేదని అన్నారు.

అవిశ్వాస తీర్మానం ద్వారానే మంత్రి వర్గ సభ్యులు తమ పదవులను విడనాడ గలరని స్పీకర్ పేర్కొన్నారు.

'ఆర్పస్' టర్బో జట్ ఇంజన్

హిందూస్థాన్ విమాన కర్మాగారంలో నిర్మాణం

బెంగుళూరు, అక్టోబరు 2— ఇక్కడి హిందూస్థాన్ విమాన కర్మాగారంలో మూడవ ఆర్పస్ 701 టర్బో-జట్ ఇంజన్ నిర్మాణం పూర్తి చేయబడింది.

ఈ ఇంజన్‌కు వైమానిక శాఖ ప్రధాన కార్యాలయం వారికి అప్పగించారు.

ఈసందర్భంలో మొన్న ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎయిర్ వైస్ మార్షల్ రంజన్‌దత్ మాట్లాడుతూ ఈ ఇంజన్ల నిర్మాణాన్ని ప్రారంభించిన అవతికాలంలోనే ఉత్పత్తి సంఖ్య నూరువరకు చేరుకొనడం ప్రశంసార్హమని అన్నారు.

ఇంజన్ నిర్మాణంలో శ్రద్ధగా పనిచేసిన ఫ్యాక్టరీ సిబ్బందికి ఆయన తన అభినందనలు తెలియజేశారు.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, అక్టోబర్ 2—

క్లోజింగ్ ...	33.46
క్లోజింగ్ ...	.

చైనాతో ఇండియా రాజీపడగలదట

అప్పుడు పశ్చిమ దేశాల భ్రమలు తొలగిపోగలవని అయూబ్ వింతవాదం

రావల్పిండి, అక్టోబర్ 2—

చైనాకు వ్యతిరేకంగా ఇండియా ఆయుధ సంపత్తిని పెంపొందింపచేయడానికి యత్నించేవారికి ఆశాభంగం కలుగుతుందని, వారి భ్రమలు తొలగిపోగలవని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిన్న రాత్రి ఇక్కడ అన్నారు.

ప్రజల నుద్దేశించి రేడియోలో ప్రసంగిస్తూ త్వరలోగాని, కొంత ఆలస్యంగానైనా ఇండియా చైనాతో ఒక ఒప్పందం చేసుకుంటుందని తాను గట్టిగా అభిప్రాయపడుతున్నట్టు ఆయన చెప్పారు..

ఇండియా, చైన

గ్రామోద్యోగుల ఇబ్బందులపరిష్కారం

విశాఖపట్నం మహాసభలో రెవిన్యూ మంత్రి హామీ

విశాఖపట్నం, అక్టోబర్ 2 — స్వాతంత్ర్యానంతరం పెక్కు వంశపారంపర్య సంస్థలు రద్దు అయినవని. పోషకస్థుడు వరకి సమాజ స్థానము. వరిస్థితులకు అనుగుణంగా సంస్కరణలు తీసుకురావాలని న్యాయ సమాచార శాఖల మంత్రి శ్రీ పి వి నరసింహారావు గత 30 వ తేదీన ఇక్కడి 25 వ ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల వంశ మహాసభకు అధ్యక్షతవహించిన సందర్భంలో ఉద్ఘాటించారు

రాష్ట్రంలో గ్రామోద్యోగుల వంశపారంపర్యహక్కులు పునరుద్ధరింపబడవని శ్రీ నరసింహారావు పేర్కొన్నారు.

ప్రభుత్వానికి గ్రామోద్యోగుల ఎడ సానుభూతికలదని, వారికి విరుద్ధంగా వెనువెంటనే ఏమీ చేయదని చెప్పారు అంతకు ముందు గ్రామోద్యోగ ప్రతినిధులు పేర్కొన్న విషయాలను గురించి ప్రస్తావించి, ముఖ్యమయిన సమస్యలు మాత్రమే సమావేశంలో చర్చించాలని శ్రీ నరసింహారావు వివరించారు.

సమావేశానికి రెండు వేల మంది ప్రతినిధులు హాజరయ్యారు.

రెవిన్యూ మంత్రి ప్రసంగం

రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. రామకృష్ణారెడ్డి మహాసభను ప్రారంభిస్తూ తమ సర్వేన్ పథకాలు, ఇబ్బందులను గురించి గ్రామోద్యోగులు ఎప్పటికప్పుడు రాయబారాలు పంపుతూనేవున్నారని. వరిస్థితులు మెరుగుపరచడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని వివరించారు.

గ్రామోద్యోగుల జీతం కొంత పెంచినందుకు ప్రభుత్వానికి అదనంగా దాదాపు కోటి రూపాయల వ్యయమవుతున్నదని శ్రీ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఉన్నతస్థాయి కమిటీ సిఫారసులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు ఆ సిఫారసులు అంగీకరించడం కాని, తోసివేయడం గాని జరగలేదు. అయితే తొందరపడి ఏ నిర్ణయం గైకొనబడదు.

గ్రామోద్యోగులను సర్వీస్‌నుంచి తొంగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఎన్నడూ లేదని, ఆ యా ప్రాంతంగం లోపభూయిష్టమయినదనే నిర్ణయానికూడా ఎన్నడూ రాలేదని మంత్రి వివరించారు. జీతాలను పెంచే సందర్భంలో, గ్రామోద్యోగులు వారసత్వ హక్కులు కోరలేదన్నారు ప్రభుత్వం నిర్ణయం గైకొనేటప్పుడు గ్రామోద్యోగుల సూచనలు పరిశీలనలోకి తీసుకుంటుందని శ్రీ రామకృష్ణారెడ్డి హామీ యిచ్చారు

రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె వీరభద్రరావు అంతకుముందు మంత్రులకు స్వాగతం చెబుతూ, గ్రామోద్యోగుల ఇబ్బందులను వివరించి, సత్వరంగా పరిష్కరించవలసిందిగా కోరారు.

శాసన సభ్యులు శ్రీ కాట్రా శ్రీరామమూర్తి శ్రీ కృష్ణమూర్తి కూడా ప్రసంగించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రామోదరం సంజీవయ్య, మునిసిపల్ పరిపాలన శాఖా మంత్రి శ్రీ ఆంధాటి వెంకట్రామయ్య ప్రభృతులు పంపిన సందేశాలను ప్రదాన కార్యదర్శి శ్రీ వి వి రత్నం చదివారు.

లక్కవరపుకోట సమితిలో గ్రామ సహాయక శిక్షణ శిబిరం

లక్కవరపుకోట అక్టోబరు 2— లక్కవరపుకోట పంచాయతీ సమితి, జడేటివలస గ్రామంలో ఇటీవల మూడు రోజులపాటు గ్రామ సహాయక శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి కాకినాడకు చెందిన శ్రీ కోళ్ళ అప్పలనాయుడు అధ్యక్షత వహించారు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ టి నరసింహారావు శిబిరం ఉద్దేశాలను చెప్పారు

ఇందు 50 మంది గ్రామ సహాయకులకు వ్యవసాయం, పశుపోషణ ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పంచాయతీ పరిపాలన సహకార సంఘాలు విద్య—సాంఘిక విద్య, ఇంజనీరింగు—సివిపాడడం మొదలగు అభివృద్ధి కార్యక్రమాలలో సమితి విస్తరణాధికారులచే శిక్షణ యివ్వబడినది. ప్రతి దినం శ్రమదాన కార్యక్రమం జరిగింది

లక్కవరపుకోట సమితి అధ్యక్షులు శ్రీ కె. వి. ఎస్. పద్మనాభ రాజు అతిథి బోటీలో గెలుపొందినవారికి బహుమతులు ఇచ్చారు.

సనత్ నగర్‌లో జే ఇంజనీరింగ్ వర్క్స్ కార్మికుల సమ్మె

హైదరాబాద్, అక్టోబర్ 2— ఇక్కడి సనత్‌నగర్‌లోని జే ఇ జనీరింగ్ వర్క్స్‌లో పనిచేస్తున్న కార్మికులు గత 30వ తేదీనుండి సమ్మె చేస్తున్నారు. సమ్మె ప్రశాంతంగా సాగుతున్నది.

సమ్మె చేస్తున్న కార్మికులు సనత్‌నగర్‌లో ఊరేగింపు జరిపారు.

అనంతరం జరిగిన సభలో శ్రీయుతులు కె. ఎల్. మహేంద్ర, మజహర్ హుస్సేన్ రాములు, మిగతా వక్తలు ప్రసంగించారు

సెప్టెంబర్ 29వ తేదీన జరిగిన ప్రదర్శనల్లో పోలీసులు 30 వ తేదీన కొన్ని వందల మంది స్త్రీలను అరెస్టు చేసినట్టు అరుణజ్యోతి వార్త.

సినిమాలలో కొత్త తారల పరిచయం

నెల్లూరు సభలో నిర్మాతలకు శ్రీ గోపాలరెడ్డి విజ్ఞప్తి

నెల్లూరు, అక్టోబర్ 2—ఇక్కడ గత నెల 29 వ తేదీన కొత్త సినిమా థియేటర్ "శ్రీనివాస్"కు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో సభకు కేంద్ర మాజీ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

ఫిలిం నిర్మాతలు పాతవారినే ప్రవేశపెడుతున్నారని నూతన నటులను ప్రజలకు పరిచయం చేయాలని ప్రతి సంవత్సరం వస్తున్న ఇస్తున్న 20 వేల రూపాయల ప్రెసిడెంట్ అవార్డును ఇంతవరకు సినీ ఫిలిం నిర్మాతలు సద్వినియోగ పరచలేకపోయారని. ఆ అవకాశం కలిగే విధంగా చిత్రాలు నిర్మించాలని శ్రీ గోపాలరెడ్డి ఉద్బోధించారు.

కొంతమంది ఫిలిం నిర్మాతలు పబ్లిసిటీ కోసం అసభ్యకరమైన పోటోలు గోడలపై అంటిస్తున్నారని ఆయన అన్నారు.

థియేటర్ యజమానులు శ్రీ అదివారాయణరెడ్డి సోదరులు మంత్రులకు, అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీ మరుపూరు కోదండరామిరెడ్డిగారు వందన సమర్పణ చేశారు.

ప్రారంభోత్సవ సందర్భంలో తమనచిత్ర పరిశ్రమకు చెందిన శ్రీ సుందర్‌లాల్ నహతా, శ్రీ జయరాం టాకీస్ (బంగాలు) మద్రాసు సినీ నటీనటులు, ఫిలిం నిర్మాతలు కుటుంబాలు పంపారు ఆహ్వానితుల సమక్షమున థియేటర్ యజమానులు 'వేంకటేశ్వర మహాత్మ్యం' (తెలుగు చిత్రం) నదర్శించారు

నర్సాపురం - హైదరాబాద్ డీలక్స్ బసు సర్వీస్

పాలకొల్లు అక్టోబర్ 2—నర్సాపురం-హైదరాబాద్ రాత్రి బస్సు సర్వీసులో ప్రస్తుతం నడుస్తున్న ఎక్స్‌ప్రెస్ బస్సుస్థానే డీలక్సు బస్సు వేయడం సాధ్యంకాదని, కొత్త డీలక్సు బస్సు వచ్చిన వెంటనే యీ రూట్‌లో ప్రవేశపెట్టే ఆలోచన కలదని ఆర్. టి సి చీఫ్ ఎగ్జిక్యూటివ్ (హైదరాబాద్) ఆఫీసునుంచి తనకు సమాధానం వచ్చినట్టు శ్రీ ఎ సత్యనారాయణ తెలియజేస్తున్నారు

బందరు-భీమవరం మధ్య చిన్న తిరువతి బస్సుల్లో నర్సాపురంవరకు పొడిగించగలమని, పాలకొల్లు మున్సిపాలిటీ వత్తిడి ఆర్. టి సి కి అన్నగించినప్పటినుండి అక్కడ బస్సుస్థాండు నిర్మాణం ప్రారంభించగలమని కూడా లేఖలో వున్నట్టు ఆయన వివరించారు

ఆకాశవాణి

శుక్రవారం, అక్టోబర్ 4

(శక 1885, ఆశ్వయుజ 12)

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6 40 ఆంగ్లమున వార్తలు, 6-45 భక్తిరంజని, 6-55 మా కిముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీమార్గం, 7 30 అల్లం కోటీశ్వరరావు: గోటువాద్యం 8-00 ఆంగ్లమున వార్తలు. మ॥ 11-30 రాష్ట్రగానం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు: మహాత్మాగాంధీ-ప్రవచనం, 12-10 భారతదేశం-చైనాభూతం, 12 20 లలిత సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 వనితావాణి, 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6 00 స్థానిక ప్రసారములు 6 05 ప్రాంతీయ వార్తలు, 6 15 నేటి విశేషం, 6 20 గ్రామస్థుల కార్యక్రమం 6-40 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 జయభేరి 7-45 సంగీత కచేరీ (మద్రాసు నుంచి రిలే), 8-55 నేటి విశేషాలు, 9 00 ఆంగ్లమున వార్తలు 9-15 భారతదేశం-చైనాభూతం, 9-25 స్వరలహరి, 9-30 నాటక (హైదరాబాద్ నుంచి రిలే) 9-45 అల్లం కోటీశ్వరరావు: గోటువాద్యం, 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 వాతావరణ మూచన, ఇవ గణ మన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 భక్తిరంజని, 6-55 మా కిముక్తావళి. 7-00 తెలుగులో వార్తలు, 7-15 గాంధీ మార్గం, 7-30 కాయకురిచి సి అరుణాచలం: వయోలిన్, 7-45 జె ఎమ్ డామింగో: వయోలిన్, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 దేశభక్తి పాటలు: దాశరథి ఎ. ఆనందమూర్తి గార్ల గేయాలు 8-30 బాలాంజ మహ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు. 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 వనితావాణి, 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక ప్రసారములు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రసంగం 7 30 తెలుగులో వార్తలు, 7-30 హైదరాబాద్ బి వలె, 7-45 కర్ణాటక సంగీతం: (మద్రాస్ నుంచి రిలే) 8-55 నేటి విశేషాలు 9-00 ఆంగ్లమున వార్తలు. 9-30 వైజ్ఞానికయాత్ర: నాటకం-ఎమ్ వి కృష్ణశర్మ: రచన 9-45 జె. ఎమ్ డామింగో: వయోలిన్, 10-00 పి. ఎస్. ఘంటసాల: పయోలిన్, 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 వాతావరణ మూచన, ఇవ గణ మన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

(89-42 మీ (3 355 కిలో సై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 హైదరాబాద్ ఎ వలె మ॥ 12 10 ఎస్ బాలసుందర్: వీణ, 2 00 గాత్ర సంగీతం: బాలాము శ్రీకృష్ణ ఎమ్. ఎల్. వసంతకుమారి, రాధ జయలక్ష్మి, సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 జయభేరి: రూపకం-కె సూర్యారావు రచన, 7-45 హైదరాబాద్ ఎ వలె, 9-15 భారతదేశం-చైనాభూతం, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9 45 ఎస్ బాలాంజ, 10-30 హైదరాబాద్ ఎ వలె, 10 35 వాతావరణ మూచన ఇవ గణ మన: ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416 7 మీ (720 కిలో సై)

ఉ॥ 6-45 మంగళగానం, 8-00 మధుర గీతం. మ॥ 1-00 హిందూస్థానీ సంగీతం, 1-30 గానమంజరి, 1-50 గీతమంజరి సా॥ 5-30 ఎ. ఎస్. అనంతగోపాలన్, 7-45 ఎ నారాయణ అయ్యర్: గోటువాద్యం 9-00 కథనం, 9-15 వాద్యగోష్ఠి, 9-45 సంగీతామృతం: టి కె. రంగాచారి, 10-00 చిత్రగీతం, 10-30 వాతావరణ మూచన, ఇవ గణ మన: ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211 3 మీ (1420 కిలో సై)

ఉ॥ 6-40 ఆంగ్లంలో వార్తలు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత మంజరి 8-00 ఆంగ్లమున వార్తలు. మ॥ 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 గీతమంజరి 50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 ఆంగ్లమున వార్తలు 6-20 వాతావరణ మూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్ల) 6.35 ఎ ఎస్. అనంతగోపాలన్, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీతమాల 7-30 జయభేరి (రూపకం) 7 45 మద్రాస్ ఎ వలె 8-15 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 భారతదేశం - చైనాభూతం 9 30 మన మూగ మిత్రులు: దుక్కిపాటి వీరయ్య ఆంగ్ల ప్రసంగం, 10-35 ఇవ గణ మన: ప్రసార సమాప్తి

నందిగామవద్ద గండివాగుపై వంతెన నిర్మాణానికి కేంద్ర సివి పాయదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు గత నెల 27 వ తేదీన శంకుస్థాపన చేసినప్పటి దృశ్యం

నూజివీడు తాలూకాలో వరి పైర్లకు తెగుళ్లు

రైతుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 2 — మాజీవీడు తాలూకాలో వర్షాభావంవల్ల పండిన వరిపంటలకు దుంపతెగుళ్లు, కోడు పట్టుటవల్ల పైరులు ఏమీ బాగుండలేదు. వగటున ఎకరానికి కనీసం 5 బస్తాలు దాన్యమైనదాలు వుండుందో లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరిపైరుకు అడుసులో వర్షములు లేకపోవడంవల్ల పైరులకు యీ దుస్థితి ఏర్పడింది.

గన్నవరం తాలూకాలో కూడా యీ-విధంగా కొన్ని ప్రాంతాలలో తెగుళ్లు పడింది. అనేక మంది రైతులు పైరులు కోయడం కూడా ఆనవసరమని భావిస్తున్నారు.

వేడళవగరాయ కూడా ఎకరానికి 3.4 బస్తాలు మాత్రం అయింది. కొంత మంది బర్పులుకూడా రాకుండా పోగలవని భావించారు తీత విరమించుకొన్నారు. ఈ తాలూకా ప్రజాపరిషత్ ఈ సంవత్సరం పంటలు పూర్తిగా లేనందువల్ల ఆందోళన చెందుతున్నారు.

ఏలూరు సభలో శ్రీ సుందరయ్య ప్రసంగం

దేశ రక్షణకు 900 కోట్లు ఖర్చు పెడుతున్నారని విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, అక్టోబర్ 2— ఏలూరుపాటున చైనా మన భూభాగంలోకి వచ్చిన మాట యథార్థమేనని, అయితే తిరిగి ఉపసంహరించుకోడంలో చైనా దాని మూలంగా ఉత్పన్నమయిన "తాత్కాలిక పరిస్థితి" ముగిసినప్పటినుంచి ప్రతిపక్ష నాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య గత నెల 29 వ తేదీన ఇక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

చైనా మనపై "అనుమానిస్తూ" మనం చైనాను "అనుమానిస్తూ" వున్నామని ఆయన అన్నారు.

ఈ "అనుమానం"కోసం ఏటా సుమారు 900 కోట్లరూపాయలు దేశ రక్షణపేరిట సైన్యాలకోసం, ఆయుధాలకోసం ఖర్చుపెడుతున్నామని అది "మన జనం" కాదని ఆయన అన్నారు.

పరస్పర వివాదం పేట పక్షమే దేశంనుంచి అప్పులు తీసుకోవడం, మన ప్రజలపై పన్నులు వేయడం సమంజసంగా లేదని కూడా ఆయనన్నారు.

ఆయన ఏలూరు రావడం సందర్భంలో స్థానిక పట్టణ కమ్యూనిస్టుపార్టీవారు వేసిన కరపత్రం గురించి ప్రస్తావిస్తూ, శ్రీ సుందరయ్య బదులుచెబుతూ, మాలో మాకు అభిప్రాయ భేదాలు వుండడం సహజమని మాలో ఎవరైనా అహ్వానిస్తే మేము వెళ్ళడం జరుగుతుందని అన్నారు.

బహిరంగ సభలో మాట్లాడబోయే ఆంధ్రదేశం కమ్యూనిస్టుపార్టీవారు వేసిన కరపత్రం గురించి ప్రస్తావిస్తూ, శ్రీ సుందరయ్య బదులుచెబుతూ, మాలో మాకు అభిప్రాయ భేదాలు వుండడం సహజమని మాలో ఎవరైనా అహ్వానిస్తే మేము వెళ్ళడం జరుగుతుందని అన్నారు.

బహిరంగ సభలో మాట్లాడబోయే ఆంధ్రదేశం కమ్యూనిస్టుపార్టీవారు వేసిన కరపత్రం గురించి ప్రస్తావిస్తూ, శ్రీ సుందరయ్య బదులుచెబుతూ, మాలో మాకు అభిప్రాయ భేదాలు వుండడం సహజమని మాలో ఎవరైనా అహ్వానిస్తే మేము వెళ్ళడం జరుగుతుందని అన్నారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ ఆకుల సుబ్బారావు అధ్యక్షత వహించారు పశ్చిమ గోదావరి జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కూడా ఈ సభా కార్యక్రమంలో పాల్గొన్నారు

చైనా తిగి మరొక పర్యాయం దాడి చేయగల అవకాశాలేవీ అని ప్రశ్నిస్తున్నారని, ఈ విషయంలో ఎవరు హామీ విస్తారని శ్రీసుందరయ్య తమ ప్రసంగంలో అన్నారు.

కొలంబో ప్రతిపాదనలను చైనా అంగీకరించనంత మాత్రాన మన "మౌనం" సహకారం రాజకీయ పక్షాలు అపేక్షించకోదని ఆయన అన్నారు

దేశ రక్షణ, భద్రత పేరుతో మనపై అధిక పన్నుల భారం మోపారని, "అమెరికా విమాన విన్యాసాలు" పర్యవసానమని ఆయన అన్నారు.

'ప్రజలలో త్యాగవిరతి పెంపొందాలి'

డాక్టర్ గోపాలరెడ్డి ఉద్బోధ

తిరుపతి, అక్టోబర్ 2—ప్రజలు స్వాతంత్ర్యోద్యమ కాలంలో కంటె నేడు ఎక్కువ త్యాగాలు చేయవలసిన అవసరం ఏర్పడినదని, ఇందుకు మిత్రమే కామరాజ్ పథకంయూపొందింతబడినదని డాక్టర్ వి గోపాలరెడ్డి తెలియజేశారు

శ్రీ గోపాలరెడ్డి నిన్న ఇక్కడ మాట్లాడుతూ మన దేశంలో నూటికి 90 వంతుల మంది నిరక్షరాస్యులై వుండగా వయోజన ఓటింగు పద్ధతి ప్రవేశపెట్టడం జరిగిందని, మూడు సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించి గలిగామని ఆయన చెప్పారు

ఇది భారతదేశంలో విజయవంతంగా జరిగిన ప్రయోగమన్నారు.

కాని ప్రజలు రాజకీయ చైతన్యాన్ని పొందడానికి మరి మూడు సాధారణ ఎన్నికలు జరుగవలసి వుంటుందని శ్రీ రెడ్డి వ్యాఖ్యానించారు.

విజయవాడ వ్యాపారి ఇంటిలో దొంగతనం

నిందితుని జాడ తెలియజేసినవారికి బహుమతి

విజయవాడ, అక్టోబర్ 2—స్థానిక ఆటో మొబైల్ వ్యాపారి శ్రీ హర్భన్‌సింగ్ ఇంటిలో గత 26 వ తేదీ తెల్లవారుమున 50 వేల రూపాయల విలువగల కరెన్సీ నోట్లు, ఆభరణాలు అపహరించబడినవి.

తన ఇంట పంటపనివారు ప్రేమ్‌సింగ్ (25) ఈ వస్తువులు అపహరించినట్టు శ్రీ హర్భన్‌సింగ్ ద్వారా తెలుస్తున్నదని దొంగతనం జరిగిన రోజున తెల్లవారుమున ప్రేమ్‌సింగ్, కాలకృత్యాలు తీర్చుకోవాలనే వంకతో, ఇల్లో నుంచి వెళ్ళిపోయాడు.

శ్రీ హర్భన్‌సింగ్ స్థానిక పోలీసుల వద్ద కేసు పెట్టారు. నిందితుని జాడ ఇంతవరకు తెలియలేదు. ప్రేమ్‌సింగ్ జాడ తెలిసినవారికి బహుమానం యిస్తానని శ్రీ హర్భన్‌సింగ్ తెలియజేశారు.

పట్టణాలు ఎదుర్కొంటున్న సమస్య

నవంబర్ 5వ తేదీన హైదరాబాద్ సభలో చర్చ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 2— రాష్ట్రంలోని పట్టణాలు, నగరాలు యెదుర్కొంటున్న పౌర సమస్యలను చర్చించడానికి పురపాలక సంఘాల అధ్యక్షులు, కమిషనర్లు ఆరోగ్యాధికారులు, ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారుల సమావేశ నవంబర్ 5వ తేదీన జరుగుతుంది.

ఈ మహాసభతోపాటు పురపాలక సంఘాల అధ్యక్షుల మండలి సర్వసభ్యసమావేశం కూడా జరగుతుందని, మండలి కార్యదర్శి శ్రీ కె. నరసింహారావుద్వారా తెలిసింది.

వివిధ మునిసిపాలిటీలు తమ అధికారుల సభల సందర్భంలో చేసిన తీర్మానాలను అమలుపరచవలసిందిగా గత 30 వ తేదీన ఇక్కడ జరిగిన ఆంధ్ర పురపాలక సంఘాల అధ్యక్షుల మండలి కార్యవర్గం ప్రభుత్వాన్ని అర్థించింది.

రెండు, మూడు గ్రేడుల మునిసిపాలిటీలలో ఆరోగ్యాధికారులు స్థానే స్పెషల్ గ్రేడ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలనే అభ్యర్థనను కార్యవర్గం పురస్కరించింది.

మునిసిపాలిటీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి సహా అందరికీ కూడా పెన్షన్ సౌకర్యాలు కలుగజేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేయడానికి తీర్మానించారు ఆ సౌకర్యం ఇప్పుడు మునిసిపాలిటీలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మాత్రం యివ్వబడుతున్నది.

వినియోగదారుల సహకార సంఘాల సౌకర్యాలు మునిసిపల్ సిబ్బందికి కూడా వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించడానికి తీర్మానించారు.

చెన్నమల గ్రామంలో నవారు నేత కేంద్రం ప్రారంభం

అత్కూరు, అక్టోబర్ 2—నల్లగొండ జిల్లా అత్కూరు సమితి చెన్నమలగ్రామంలో నవారు నేత శిక్షణానికి బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు

గ్రామంలో వుండే స్త్రీలు తమ విరామ సమయంలో నేత కుట్టువని, ఎంబ్రాయడరీ మొదలైన పనులు సులువుగా నేర్చుకొనవచ్చునని బి. డి. వో. వివరించారు.

ఈ కేంద్రంలో 30 మంది మహిళలు పనిచేస్తూ శిక్షణ పొందుతున్నారు.

శ్రీ రాఘవ నాటక కళా పరిషత్తు

నంద్యాలలో ఏర్పాటు

నంద్యాల, అక్టోబర్ 2 — స్థానిక శ్రీ వారవి భవనంలో వివిధ నాటక కళా సమితుల సభ్యులు సుమారు 25 మంది సమావేశమై "శ్రీ రాఘవ నాటక కళా పరిషత్తు"ను ఏర్పాటుచేయడానికి నిర్ణయించారు

తాత్కాలికంగా కార్యవర్గం సభ్యులుగా ఎన్నికయ్యారు:

అధ్యక్షుడు: శ్రీ అత్మకూరు నాగభూషణం రెడ్డి (మునిసిపల్ చైర్మన్) ఉపాధ్యక్షులు: పర్దాల్ సేవూ కొండన్న, శ్రీ ఎం. సుబ్బారెడ్డి ప్రదానకార్యదర్శి: శ్రీ కె వి రాయుడు: కార్యదర్శి శ్రీ ఆనవాటి ఈశ్వర సహాయ కార్యదర్శులు: శ్రీ యుతులు ఎం సుబ్రహ్మణ్యం ఎన్ వి శేషయ్య, ఎన్. ఎ అజీజ్; సభ్యులు శ్రీయుతులు జి. ఎస్. ఎస్. మూర్తి పున్నాల నిత్యానంద రాయుడు, కోటారికాట: డాక్టర్ వి తిరుమలరావు.

నాటక కళా పరిషత్తు రిజిస్ట్రేషన్ త్వరలో చేయించాలని సభ్యులు నిర్ణయించారు వచ్చే దసరా పండుగ రోజున వివిధ నాటక కళా సమితులలోని సభ్యులందరు కలసి ఒక నాటకాన్ని వేసి శ్రీ రాఘవ నాటక కళా పరిషత్తు ప్రారంభోత్సవం చేయనున్నారట.

హైదరాబాద్‌లో టి. బి. సీళ్ల విక్రయం

అయిదవ తేదీన గవర్నర్‌చే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 2— 14 వ టి. బి. సీళ్ల విక్రయ ఉత్సవానికి అయిదవ తేదీన ఇక్కడ సుల్తాన్ బజార్‌లోని భారత వైద్య సంఘం హాలులో ప్రారంభోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంలో ఆంధ్ర దేశ్ ట్యుబర్‌క్యులోసిస్ అసోసియేషన్ అధ్యక్ష సర్వసభ్య వార్షిక సమావేశం కూడా జరుగుతుంది.

టి. బి సీళ్ల విక్రయ ఉత్సవానికి గవర్నర్ శ్రీ ఎమ్. ఎ శ్రీనివాస్ ప్రారంభోత్సవం చేస్తారు. ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎన్. ఆర్ వై శివరామప్రసాద్ అధ్యక్షత వహిస్తారు.

13 వ టి. బి సీళ్ల విక్రయంలో పాల్గొన్నవారికి హైదరాబాద్ మేయర్ శ్రీ ఇనాక్ లాల్‌గుప్తా బహుమతులు. మెరిట్ సర్టిఫికేట్లు అందచేస్తారు.

సికింద్రాబాద్‌లో ఇత్తడి, రాగి సహకార సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 2— సికింద్రాబాద్ జీరావద్దగల విశ్వకర్మ ఇత్తడి, రాగి పారిశ్రామిక సహకార సంఘం ఎ ఖిదవ సర్వసభ్య సమావేశానికి గత 28 వ తేదీన పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం ఎస్ లక్ష్మీనరసయ్య ప్రారంభోత్సవం చేశారు సంఘం సాధించిన కృషికి మంత్రి సంతృప్తి వెలిబుచ్చారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ పై. ఎస్ రావు అంతకుముందు మంత్రికి స్వాగతం చెబుతూ ఇత్తడి, రాగి పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఆ సమస్యలను మంత్రి సానుభూతితో పరిశీలించగలరనే ఆశాభావం వెలిబుచ్చారు.

మంత్రి ప్రసంగిస్తూ ఈ సంఘానికి ముడిసరుకు కేటాయింపులో న్యాయం జరిగేటట్లు చూస్తానని పేర్కొన్నారు సంఘాలకు సర్వతోముఖ పెట్టుబడిలేదు సంఘం లేకుండా చూస్తానని డాక్టర్ లక్ష్మీనరసయ్య వాగ్దానంచేశారు

కార్యదర్శి శ్రీ ఎన్ బిక్షమయ్య సమర్పించిన 1962-63 జమా ఖర్చులు, నివేదిక ఏ గీవంగా ఆమోదించారు.

1963-64 సంవత్సరానికి ఈ కింది వారితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

శ్రీయుతులు పై ఎస్ రావు (అధ్యక్షుడు), వస్త్రం బ్రహ్మయ్యాచారి (ఉపాధ్యక్షుడు) బొమ్మెజి అచారి (కోశాధికారి) సంకోజు అనంతాచారి (కార్యదర్శి) ముంజం పల్లి అచారి (సంయుక్త కార్యదర్శి) ఎ నారాయణ, ఎన్. సుదర్శనం, ఎన్ బిక్షమయ్య (సభ్యులు).

కొల్లేటి ముంపులో రాజకీయ బాధితుల భూములు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, అక్టోబర్ 2 — ఏలూరు తాలూకా కొల్లేటి ముంపు భూముల రాజకీయ బాధితుల కార్యకరణ సమితి కార్యదర్శి శ్రీ హనుమాన్ శెట్టి రామారావు కింది ప్రకటన చేస్తున్నారు:

"ఏలూరు తాలూకా పోలంగి పోతుమూరు దోసపాడు మొదలగు గ్రామాలలో ముంపు భూములకు రాజకీయ బాధితులకు పట్టాలు ఇచ్చారు

"వాటి మీద ప్రభుత్వమే వ్యవసాయాభివృద్ధి కోసం ఋణాలు ఇచ్చారు. రాజకీయ బాధితులు ఎంత కష్టపడి, వ్యవసాయం చేసినా వరద ముంపు వల్ల పంటలు దెబ్బతినడం తప్పడం లేదు

"వ్యవసాయానికి ఈ భూములు పనికి రావని యోగమని ప్రభుత్వాధికారులు తగిన సమయంలో తెలియజేసివున్నారు ఈ భూములకు బదులుగా వేరే చోట భూములు ఇవ్వాలని 1961లోను, 1963లోను రెవిన్యూశాఖా మంత్రిని కలవనుకొని అభ్యర్థించడం జరిగింది. తగు సహాయం చేస్తామని వారు వాగ్దానం చేశారు కూడా.

"వాగ్దానం చేయడమే కాకుండా రిమార్కు పంపమని క్రింది అధికారులను ఆదేశించారు. ఈలోగా భూమిశిస్తు బకాయిలను చెల్లించాలని రెవిన్యూ అధికారులు కోరగా, రాజకీయ బాధితులు చెల్లించివేశారు. కాని ఋణాల బకాయిలు మిగిలివున్నాయని ఈ మధ్య రాజకీయ బాధితుల భూములను చాలవరకు పోతుమూరులో వేలం వేశారు. మిగిలినకొద్ది భూములను కూడా వేలం వేయడానికి అధికారులు సిద్ధపడుతున్నారు.

"ప్రజలు ఎవ్వరూ పాడనందున, ప్రభుత్వానికే ఈ భూములు వేలంద్వారా చెందిపోయినవి. కాని ఈ వేలాన్ని పై అధికారులు సమర్థించకపోవచ్చు, రాజకీయ బాధితులు చాలా పేదవారని, జీవనాధారంలేక చితుకులు కూడా వున్నారని మనవి చేస్తున్నాను.

"ఈ ముంపు భూములకు బదులుగా వేరేచోట భూములు కేటాయించి, పట్టాలు ఇవ్వాలని తెలంగాణాలో తక్కువని ఋణాలు రద్దు చేసినట్టు ఇక్కడ కూడా నష్టపోయిన బాధితుల పాత ఋణాలు రద్దు చేయాలని అభ్యర్థిస్తున్నాను. ప్రభుత్వం రాజకీయ బాధితుల కోసం ఇచ్చిన భూములను ఈ విధంగా వేలంవేసి తిరుకొనడంవల్ల బాధితులు ఎంతగానో ఆందోళన చెందుతున్నారు."

అశ్లీల సాహిత్య విక్రేతలకు జరిమానాలు

భీమవరం, అక్టోబరు 2— భీమవరం, పాలకొల్లులలో 20 వ తేదీన పోలీసువారు దాడులు జరిపి అశ్లీల సాహిత్యం అమ్మేవారిని పట్టుకొని స్థానిక జిల్లా మున్సిఫ్ మే

వన్యమృగ రక్షణ

ప్రజలు శ్రద్ధ వహించాలని కేంద్ర మంత్రి డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 2—

అడవులు, వన్య మృగాల సంరక్షణకు ప్రజలు దీక్ష వహించాలని కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి డాక్టర్ రామ్ సుభగ్‌సింగ్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

జూలాజికల్ పార్క్‌లో తొమ్మిదవ వన్యమృగ సంరక్షణ వారోత్సవాలకు డాక్టర్ సింగ్ ప్రారంభోత్సవం చేస్తూ, మానవాళికి అడవి జంతువుల ఉపయోగాన్ని గురించి తెలియజేయడానికి సమావేశాలను, సినిమాల ప్రదర్శనను, జంతు ప్రదర్శనశాలలను, యాత్రలను ఏర్పాటుచేయాలని చెప్పారు.

ప్రతి ప్రాంతంలోను తగు సంఖ్యలో వన్యమృగాలు వుండాలని, అ సంఖ్య పెరిగి వన్నుడు వేటాడవచ్చునని ఆయన అన్నారు. రాష్ట్రప్రభుత్వాలు కూడా ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చాయని ఆయన తెలియజేశారు.

అమెరికా, ఆఫ్రికా దేశాలలోవలె వాణిజ్య దృక్పథంతో వన్య మృగ జాతులను అభివృద్ధి చేయడానికి హెచ్చు అవకాశాలు వున్నవని ఆయన అన్నారు.

అడవి జంతు జాలానికి పునరావాసాన్ని కల్పించే విషయంలో మహాత్మా గాంధి నిర్వహించిన అహింసా సిద్ధాంతాన్ని ఆదరణలో పెట్టాలని ఆయన ఉద్బోధించారు.

పశుసంవర్ధక మంత్రి శ్రీ విద్యానంద క్రమంగా ప్రభృతులు హాజరయ్యారు.

అలహాబాద్ విద్యార్థుల విడుదల

అలహాబాద్, అక్టోబర్ 2—అలహాబాద్ యూనివర్శిటీ వైస్-చాన్సలర్ గృహం వద్ద జరిగిన అల్లర్ల సందర్భంలో కిందటి శనివారం నాడు అరెస్టు చేసిన వన్నెండుమందిని-విరిలో ఎక్కువ మంది విద్యార్థులు— జెయిల్ మీద విడుదల చేయాలని ఇన్న జుడీషియల్ సిటీ మేజిస్ట్రేట్ శ్రీ షియోఫెర్ సింగ్ ఉత్తరువు చేశారు.

ఈ ఉత్తరువు ప్రకారం విడుదల కానున్న వారిలో అలహాబాద్ యూనివర్శిటీ విద్యార్థుల యూనియన్ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎన్. చౌధురి కూడా వున్నారు.

హైదరాబాద్ కార్పొరేషన్ కార్మికుల ఐక్యత

మంత్రి శ్రీ గురుమూర్తి పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 2— స్థానిక మునిసిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులలో ఐక్యత ఏర్పడినందుకు కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి హర్షం వెలిబుచ్చారు. కార్మికులలో ఇంతవరకు వున్న పోటీ సమసిపోయి, ఏక సంఘం ఏర్పాటు చేసుకున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ మునిసిపల్ సహకార వర్కర్ యూనియన్ (ఐ. ఎన్. టి. యు. సి.) తరఫున మ్యునిసిపల్ కమిషనర్ శ్రీ అజిత్ సింగ్‌కు చేసిన సన్మాన సందర్భంలో శ్రీ గురుమూర్తి ప్రసంగిస్తూ చాలా కాలంగా వున్న వివాదాలను శాంతియుతంగా పరిష్కరించు కొన్నందుకు యూనియన్ని, కార్పొరేషన్‌వారిని అభినందించారు. శ్రీ అజిత్‌సింగ్ చక్కగా పరిపాలింతగల రని మంత్రి అభిప్రాయం వెలిబుచ్చారు.

శ్రీ అజిత్‌సింగ్ ఉపకారకిని కృతజ్ఞత వెలిబుచ్చారు. అంతకు ముందు కార్యదర్శి శ్రీ సర్ ప్రాణ్ షరీఫ్ మంత్రికి, కమిషనర్‌కు స్వాగతం చెప్పారు. యూనియన్ అధ్యక్షుడు శ్రీ టి. గోవిందు సింగ్‌కూడా ప్రసంగించారు.

శ్రీ అమరనాథ్ వందనసమర్పణచేశారు.

"ఎన్. జి. జి. వోల అలవెన్స్ పెంచాలి"

శాసనమండలి సభ్యుల ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 2— నెలసరి జీతంలో అలవెన్స్ నది రూపాయలు పెంచాలని ఎన్. జి. జి. వోం సంఘం చేసిన ప్రతిపాదనను బలపరుస్తూ శాసనమండలి సభ్యులు శ్రీ డి. వి. సుబ్బశాస్త్రి, శ్రీ వి. సి. రాఘవాచారి ఒక ప్రకటన చేశారు.

సెక్రటేరియట్, నాన్-సెక్రటేరియట్ ఉద్యోగుల జీతాల స్కేలులోగల వ్యత్యాసాలను తొలగించాలని కోరారు. ప్రత్యామ్నాయ ఉపాధి చూపకుండా, పొదుపు పేరుతో, తక్కువ గ్రేడు ఉద్యోగులను రిట్రెంచ్ చేయరాదని కోరారు.

క్రీడాభిరామం

వెయిన్ ఉద్ దౌలా క్రికెట్ పోటీ ప్రారంభం

హైదరాబాద్ జట్టుకు జయసింహ నాయకత్వం

హైదరాబాద్, అక్టోబర్ 2— మొయిన్-ఉద్-దౌలా గోల్డ్ కప్ క్రికెట్ పోటీలలో "స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా"తో పోటీ చేయనున్న హైదరాబాద్ Xi జట్టుకు జయసింహా కెప్టెన్‌గా వ్యవహరిస్తారు.

ఈ పోటీలో పాల్గొంటున్న ఆయిదు జట్టులలో ఆసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ (బొంబాయి) కూడా కలదు.

నేడు హైదరాబాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాల మధ్య పోటీ ప్రారంభమైనది. ఇది వరుసగా మూడురోజులు జరుగుతుంది ఈ పోటీలో నెగ్గినజట్టు ఎ.సి.సి తో 8, 9, 10 తేదీలలో ఆడుతుంది.

రెండవ వగంలో విజయనగర Xi టాటా జట్టుతో 5, 6, 7 తేదీలలో పోటీ చేస్తుంది.

ఫైనల్స్‌పోటీమాత్రం నాలుగురోజులు - 12 నుంచి 15 - జరుగుతాయి.

హైదరాబాద్ జట్టు పేర్లు:

ఎం. ఎల్. జయసింహ (కెప్టెన్), అబ్బాస్ అలీబేగ్, లలిత్‌మోహన్, వెంకటేశ్, మహేంద్రకుమార్, అబిద్ అలీ, ప్రేమ్‌కుమార్, హమీద్‌ఖాన్, జైరామ్, ఇసిథెకర్ ఉద్దీన్, కరీమ్ ఉల్‌హక్, మజ్‌హర్ అలీ బేగ్, వహీద్ యార్‌ఖాన్, లక్ష్మణ్.

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా: ఎన్. జె. దివాకర్ (కెప్టెన్) విజయ మెహరా, ఆర్. వి. అకరేకర్, మిల్ఖాసింగ్, వాడేకర్, రక్షిత్ వర్మేనా, హనుమంత్‌సింగ్, రఘువీర్, రామకృష్ణన్, చున్ని గోస్వామి గుప్తే, వి. వి. కుమార్, రవీంద్రపాల్, హబీబ్ అహమ్మద్.

సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలు

మద్రాసు, అక్టోబర్ 2—సంతోష్‌ట్రోఫీ జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు మద్రాసులో 1964 ఫిబ్రవరి 8 వ తేదీనుంచి ప్రారంభం కావచ్చునని తెలుస్తున్నది.

దక్షిణ మండల రంజీ ట్రోఫీ పోటీల

కార్యక్రమంలో మార్పులు

మద్రాసు అక్టోబర్ 2—దక్షిణ మండలం రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీల తేదీలు, స్థలాలు రంజీ ట్రోఫీ ఉప సంఘం సవరించింది ఆ సవరణల వకారం ఈ క్రింది విధంగా పోటీలు నిర్వహించబడతాయి:

హైదరాబాద్, మద్రాసుల మధ్య డిసెంబర్ 6 7 8 తేదీలలో మద్రాసులోను హైదరాబాద్, కేరళల మధ్య డిసెంబర్ 1, 2 4 తేదీలలో కాలికట్‌లోను; హైదరాబాద్, మైసూర్‌ల మధ్య హైదరాబాద్‌లో నవంబర్ 23, 24 25 తేదీలలోను; హైదరాబాద్, ఆంధ్ర జట్టుల మధ్య కొత్తగూడెంలో నవంబర్ 16 17, 18 తేదీలలోను ఆంధ్ర, మద్రాసుల మధ్య జనవరి 3, 4, 5 తేదీలలో అనంతపురంలోను మైసూర్, ఆంధ్రల మధ్య డిసెంబర్ 6, 7 8 తేదీలలో గుంటూరులోగాని, వెంకటగిరిలోగాని పోటీలు జరుగుతాయి.

ఆంధ్ర, కేరళ జట్టులకు డిసెంబర్ 14, 15, 16 తేదీలలో కాలికట్ లేదా పెరిగరిలో పోటీ జరుగుతుంది.

సుబ్రతో ముఖర్జీ ఫుట్‌బాల్ పోటీలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 2—ఇక్కడ జరగనున్న సుబ్రతో ముఖర్జీ ఫుట్‌బాల్ పోటీలలో 14 రాష్ట్రాలకు చెందిన అగ్రస్థాయి జట్టులు పాల్గొంటాయి.

ఈ పోటీలలో ఫైనల్స్ ప్రధాని నెహ్రూ జన్మదినమైన నవంబర్ 14వ తేదీన జరగవచ్చు. ఈ పోటీలు ఈ నెలాఖరులోగాని వచ్చే మాసారంభంలోగాని ప్రారంభం కావచ్చు.

డ్యూరాండ్ ఫుట్‌బాల్ పోటీలు నవంబర్ 5వ తేదీ నుంచి గాక, 15 వ తేదీ నుంచి ప్రారంభం కాగలవని టోర్నమెంట్ కమిటీ ప్రకటించింది.

కొలంబోలో బాస్కెట్ బాల్ పోటీలలో పాల్గొనవలసిందిగా ఆహ్వానింపబడిన ఆయిదు భారతీయ జట్టులకు సింహళ అధికారులు వీసా నిరాకరించినట్టు కొలంబో వార్త.

రానున్న ఆరు నెలలకు దిగుమతి విధానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 2— అక్టోబర్—మార్చి లైసెన్సింగ్ కాలంలో అనుమతిపొందిన దిగుమతిదారులు, విదేశీ వర్తకాల సహకార సంఘాలు చేసికొనే సరుకుల దిగుమతిలో ఎట్టికోత వుండదని నిన్న ఇక్కడ అధికారపూర్వకంగా ప్రకటించారు

అనుమతి పొందిన దిగుమతిదారులకుకూడా చేసిన ఆదేశపు లైసెన్సులలోకూడా కోత వుండదని ఈ ప్రకటనలో తెలియజేశారు

వాస్తవమైన వినియోగదారుల విషయంలో అనువరించతగు విధానంలో ఏవైనామార్పులు వున్నట్టయితే కొంది రోజులలోనే మళ్ళా ప్రకటన వెలువడగలదు.

మిత్రరాజ్యాలనుంచి ఇండియాకు నిర్మాణరంగం బుకాయించి లభించినందువల్ల వాస్తవ వినియోగదారుల విషయంలో దిగుమతుల నిబంధనలను సడలించడానికి అవకాశంగలదని భావిస్తున్నారు.

ఎత్తుగా పైకి ఊగుతూంది

అసలైన గొల్లభామ డబ్బాలకే మూతమీద ఎంబాస్ ముద్ర ఉంటుంది

డబ్బా పూర్తిగా తెరిచి పాలను గాజు జాడీ లోకో లేక గిన్నెలోకో వంచండి.

గొల్లభామ మార్కు గడ్డ పాలు డబ్బా తెరిచీ తెరవడంతోటే చంద్రలోకంలోకి ప్రయాణం చేస్తూన్నట్టు ఆనందంతో ఉబ్బిపోతారు. ప్రతి గొల్లభామ మార్కు పాలడబ్బా కూడా అంచులవరకు నిండా మంచి పుష్టిని ఉత్తేజాన్ని కల్గించే తియ్యని తాజా పాలు రుచికరంగా మీగడంత చిక్కుగా గట్టిపరచబడి ఉంటాయి.

కుటుంబానికంతా ఇష్టమైన గొల్లభామ మార్కు గడ్డపాలే స్వచ్ఛమైన పాలసత్తువను ఆరగించి మంచి పుష్టితో ప్రపంచ శిఖరాన్ని ఎక్కి ఆనందపడడానికి సులువైన ఉపాయము!

గొల్లభామ

మార్కు

పూర్తి వినాగడగల తియ్యని గడ్డ పాలు

NESTLE

నెస్సల్ ఉత్పాదన

JWT-ND-2716

ముఖ్య ప్రకటన

రవి మనీ సర్క్యులేషన్స్

సభ్యులకు శుభవార్త

"ఎ" షెడ్యూలు, రెండవ కాలంలోని సభ్యులకు సభ్యత్వ రుసుము రు 7-18 నుంచి రు 7-74 పెంచి వదరు కాలంలోని సభ్యులికి ఒక రూపాయి చెల్లించే విధంగా పత్రకం లాభాలు విస్తరించవలసిన సంకల్పించబడింది. ఇలా చేయడం వల్ల పత్రకంలో మొత్తంలాభం రు 8021-66 నుంచి రు 8025-24 కు పెరుగుతుంది.

సభ్యుల దృష్టికి తీసుకువచ్చే దేమనగా, ఏ కారణంచేతనయినా ఒకటవ కాలంలోని ఒక సభ్యుడు, ముగ్గురు సభ్యులను జేర్చి, తన సొమ్ము రు. 7-74 రాబట్టుకోలేకపోయిన ఎడల సభ్యత్వ రుసుము తిరిగి చెల్లించబడడానికి, సంస్థ పాలసీ రిజిస్టర్డ్ పోస్టుద్వారా తిరిగి పంపుతూ సభ్యత్వ రుసుము వారము అడగవలసిందిగా కోరబడుతున్నారు అతని సభ్యత్వరుసుం సంవత్సరం ఆఖరున వడ్డీ లేకుండా అందుకుపోయిన చిల్లరఖర్చులు మినహాయించుకొని వారనుచేయబడును.

హెచ్.ఓ. చిక్కడపల్లి, హైదరాబాద్, ఆం. ప్రదేశ్ } మేనేజర్, రవి మనీ సర్క్యులేషన్స్



Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Nayla Venkateswara Rao.